
18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్


ఆదివారం 16 ఫిబ్రవరి 2025 పేజీలు 13

# అభివృద్ధే లక్ష్యం

**ప్రేమ్‌నగర్‌లో రూ.42.30 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిత నిశ్చయంతో ముందుకెళ్తోందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్ నగర్ లో శనివారం రూ. 42.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేసారు.రూ. 22.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీవరేజీ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, హైదరాబాద్ నగరాన్ని సుందరంగా, స్వచ్ఛ, పచ్చ నగరంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మేయర్ తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ, రోడ్డు, తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు పలు అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. తమ అవసరాలకు అనుగుణంగా సి సి రోడ్లు, సీవరేజీ లైన్ అభివృద్ధి పనులు తమ కాలనీలో చేపట్టడం పట్ల ప్రేమ్ నగర్ వాసులు మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివకుమార్, సంబంధిత శాఖల అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బంజారాలను సన్మాన మార్గంలో నడవడానికి సంత సేవలాల్ కృషి చేసిన ఆదర్శమూర్తిని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గం లోని బాలాజీ నగర్ లో సేవాలాల్ నగర్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం అని అన్నారు. తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించి బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు అని కొనియాడారు. దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త శ్రీ సేవాలాల్ మహరాజ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కూకట్ పల్లి మండలం తాసిల్దార్ స్వామి, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబు రావు, ప్రభాకర్ గౌడ్, హరినాథ్ , శంకర్. కైలా, హరి, కళ్యాణ్, బీమ్లా, రతన్, భవన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ల సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు గుర్తింపు వచ్చే విధంగా ముందుకు వెళ్లాలని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి వారి వారి డివిజన్ లొ పార్టీని బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో తిరుగులేని శక్తిగా చేయాలన్నారు.మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ ఎస్ ఎన్ డి పి నాలాలకు కావలసిన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తక్షణమే తనకు ప్రతిపాదనలు ఇచ్చినట్లయితే పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు.

# జీ హై స్కూల్ మాయాజాలం..!

- ఎఫ్టీఎల్ పరిధిలో స్కూల్ భవన నిర్మాణం
- 353 సర్వే నెంబర్లోని ఎకరా 30 గుంటల భూమి ఆక్రమణ
- యాదాద్రి భువనగిరిలోని స్కూల్ పర్మిషన్లతో స్కూల్ ఏర్పాటు
- స్థానికులకు కూడా ఇతర జిల్లాలో చదివినట్లుగా వస్తున్న సర్టిఫికెట్లు
- ఆశ్చర్యపోతున్న తల్లిదండ్రులు
- గ్రౌండ్ ఏర్పాటుతో ఫీజుల పెంపు
- తమ పరిధిలోకి రాదంటున్న రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ
- విద్యాశాఖ ఉన్నతాధికారులు, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
- శనివారం స్కూల్ ఎదుట ధర్నాకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు

హయత్ నగర్, మేజర్ న్యూస్ః ప్రైవేట్ స్కూల్స్లో ఉండే మాయనే వేరు..! తమ స్కూల్లో ఇలాంటి సౌకర్యాలు, ఇంత మంచి స్టడీ ఉంటుందని ప్రచారం చేసుకునే యాడ్స్ ఎన్నో చూస్తుంటాం. కానీ, హయత్ నగర్ పాతరోడ్డులోని అన్మగల్ల హయత్ నగర్లో ఉన్న జీ హై స్కూల్ భాగోతమే వేరుగా ఉంటుంది. ఈ స్కూల్కు సంబంధించిన పర్మిషన్లు ఇక్కడివి కావనే విషయాన్ని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరోవైపు స్కూల్ భవనం కూడా చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించగా, ఎకరా 30 గుంటల భూమిని ఆక్రమించి మరీ నిర్మాణం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎంతో మంది జీవితాలతో ఆటలాడుతున్న హయత్ నగర్ జీ హై స్కూల్ మాయాజాలంపై విద్యాశాఖ, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థుల



సూర్య
ఆదివారం
16 ఫిబ్రవరి 2025

# జీ హై స్కూల్ మాయాజాలం..!





**మొదటి పేజి తరువాయి :** తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఉదయం ఫీజుల విషయమై తల్లిదండ్రులు స్కూల్ ఎదుట ధర్నా నిర్వహిస్తే, సోమవారం మాట్లాడదామంటూ యాజమాన్యం దాటవేసే ప్రయత్నం చేసింది.

**ఎఫ్టీఎల్ పరిధిలో స్కూల్ భవన నిర్మాణం..** హయత్ నగర్ బాతుల చెరువు కట్ట పక్కన ఉన్న రోడ్డును ఆనుకుని జీ హై స్కూల్ నిర్మాణాన్ని చేపట్టారు. ఇది ఎఫ్టీఎల్ పరిధిలోకి వస్తుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా అన్మగల్ హయత్ నగర్ పరిధిలోని 353 సర్వే నెంబర్లో ఎకరా 30 గుంటల భూమిని ఆక్రమించి స్కూల్ భవనాన్ని విస్తరించి నిర్మాణం చేపట్టారని గతంలోనే అప్పటి కార్పొరేటర్ సైతం నిరసనలు చేపట్టారు. కానీ, రాజకీయ అండదండలతో అందరి నోర్లు మూయించారని పబ్లిక్ బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇంత కుట్రలకు పాల్పడుతూ నిర్మించిన స్కూల్ భవన నిర్మాణం చెరువు అలుగు పారితే స్కూల్ గోడలు తడిసి ముద్దవుతున్నాయి. చెరువు నీరు భవనాన్ని ఆనుకుని వెళ్లకుండా ఇప్పుడు మట్టిపోసి చదును చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

**స్కూల్ భవనం ఇక్కడే.. పర్మిషన్లు ఎక్కడో..!** అన్మగల్ హయత్ నగర్లో కొనసాగుతున్న జీ హై స్కూల్లో వందలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారంతా హయత్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాల వారే. కానీ, ఈ స్కూల్ మాత్రం యాదాద్రి భువనగిరి జిల్లా పర్మిషన్లతో కొనసాగుతోందని బహిరంగ రహస్యం. యాదాద్రి భువనగిరిలో ఉన్న స్కూల్ పర్మిషన్లతో ఇక్కడ కొనసాగుతోంది. ఈ విషయం స్థానికంగా తమ పిల్లలను స్కూల్కు పంపిస్తున్న తల్లిదండ్రులకు మాత్రం తెలియకుండా మేనేజ్ చేయడంలో స్కూల్ యాజమాన్యం సక్సెస్ అయ్యిందనే చెప్పాలి. ఎవరైనా ఎడ్యుకేటెడ్ పేరెంట్స్ వారిని స్కూల్ పర్మిషన్ల విషయమై అడుగగా వారికి అన్ని పర్మిషన్లు ఉన్నాయని చెక్ చేసుకోవాలనే సమాధానంతో అడిగిన వారు కూడా ఉండవచ్చులే అని లైట్ తీసుకుంటున్నారు.

నష్టపోతున్న విద్యార్థులు..

తమ పిల్లలు రంగారెడ్డి జిల్లా పరిధిలోని స్కూల్ చదువుతున్నారని, వారికి ఇదే లోకల్ అని అనుకుంటున్న తల్లిదండ్రులకు అసలు విషయం తెలిస్తే ఆశ్చర్యపోతున్నారు. యాదాద్రి భువనగిరి పర్మిషన్లతో ఇక్కడ కొనసాగుతున్న జీ హై స్కూల్ లోని విద్యార్థులకు పక్క జిల్లాకు సంబంధించిన స్కూల్లో చదివినట్లుగా సర్టిఫికెట్ వస్తే గాని అసలు విషయం బయటకు రావడం లేదు. దీంతో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత పై చదువుల కోసం వెళ్తున్న స్టూడెంట్స్ పక్క జిల్లాలో చదివినట్లుగా సర్టిఫికెట్ వస్తున్న విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. కానీ, రంగారెడ్డి జిల్లా లోకల్ లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారనే చెప్పాలి. ఏదైనా జాబ్ పర్పస్లో వెళ్లే వారికి దీని తీవ్రత అర్థమై తలలు పట్టుకుంటున్నారు.

విమర్శలకు కేరాఫ్...

జీ హై స్కూల్ అంటేనే హయత్ నగర్ ప్రాంతంలో విమర్శలకు కేరాఫ్గా మారుతోంది. గ్రౌండ్ పెద్ద మార్చామని, ప్లే గ్రౌండ్లో సదుపాయాలు కల్పించామని ఇలా ప్రతి ఏడాది ఫీజులు పెంచుతున్నారని ఈనెల 7వ తేదీన తల్లిదండ్రులు స్కూల్ ముందు ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు గొడవ పెద్దది కాకుండా ఘటనా స్థలానికి చేరుకోగా, మిమ్మల్ని ఎవరు రమ్మన్నారు. ఏదైనా ఉంటే మేము చూసుకుంటామంటూ వారితో దురుసుగా ప్రవర్తించడం విశేషం. అక్కడ నిరసనకు దిగిన తల్లిదండ్రులతో స్కూల్ యాజమాన్యం మాటలు విచిత్రంగా అనిపించాయని పేరెన్స్ చెప్పడంతో అందరూ ముక్కున వేలు వేసుకున్నారు. ప్రతి ఏడాది తమ స్కూల్లో వసతులు పెంచుతున్నామని అందు కోసమే ఫీజులు పెంచుతున్నామనడంతో ఆశ్చర్యపోవడం తల్లిదండ్రుల వంతయ్యింది. ధర్నా విషయంపై వారం తర్వాత చూద్దామని చెప్పగా, తల్లిదండ్రులు శనివారం మళ్లీ ధర్నా చేపట్టారు. మళ్లీ మాట మార్చిన యాజమాన్యం సోమవారం మాట్లాడదామంటూ దాటవేసింది. గతేడాది ఓ ముస్లిం విద్యార్థిని బూర్క వేసుకుని వెళ్లగా, దానిని తీసి వేయాలని భోజనం చేస్తున్న ఆ స్టూడెంట్ను బయటకు పంపించగా, ఈ విషయాన్ని గుట్టుగానే ఉంచి, భయటకు రాకుండా యాజమాన్యం జాగ్రత్త పడింది. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇలా మరెన్నో వివాదాలు, విమర్శలతో రాజకీయ, ఆర్థిక పలుకుబడితో కొనసాగిస్తున్న హయత్ నగర్ అన్మగల్ హయత్ నగర్లోని జీ హై స్కూల్పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఇలాంటి స్కూల్ పై చర్యలు తీసుకుని మళ్లీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిర్ణయం తీసుకోవాలని విద్యా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అహింస శాంతి ప్రేమ మార్గాలను చూపిన సంత్ సేవాలాల్ మహారాజ్

## గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు



మియాపూర్,మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని సమాజ శ్రేయస్సు కోసం ఆయన ఎంతో కృషి చేశారని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. అహింస శాంతి ప్రేమ మార్గాలను ఆయన చూపారని సంత్ బాట అందరికీ ఆదర్శనీయమన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండా లో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగా రావు, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా , బిఎస్ఎన్ కిరణ యాదవ్ , ఎర్రవల్లి సతీష్, వాలా హరీష్ రావు ,గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, బి ఆర్ ఎస్ వి యశ్వంత్ కుమార్, శ్రీనివాస్, రమేష్ యాదవ్, ముజీబ్, బాబూమోహన్ మల్లేష్, రాజు అమలవలస రాజు వడ్డే రాజ్, రామకృష్ణ గౌడ్ , సతీష్ తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, సీతారాం నాయక్, శ్రీధర్ ముదిరాజ్, రెడ్డి నాయక్ , కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మలికార్జునగర్‌లో ప్రారంభమైన ఇంటర్ డిస్ట్రిక్ట్ తెలంగాణ క్యారమ్ టోర్నమెంట్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరంగారెడ్డి డిస్ట్రిక్ట్ క్యారమ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 52వ సీనియర్ ఇంటర్ – డిస్ట్రిక్ట్ తెలంగాణ క్యారమ్ టోర్నమెంట్ శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగరా కమ్యూనిటీ హాల్లో ప్రారంభమయింది. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 130 మంది క్రీడాకారులు పాల్గొనగా వారికి నిర్వాహకులు ఉచిత వసతి, బోజన సదుపాయం కల్పించారు. టోర్నమెంట్‌ను తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ప్రారంభించారరు. ముఖ్య అతిధులుగా ఆర్.ఆర్. డిసిఎ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, జనరల్ సెక్రటరీ సాయికృష్ణ, ఏఐసిఎఫ్ ఖజాంచి మదన్‌రాజ్, ఆర్ఆర్. డిసిఎ ఉపాధ్యక్షుడు పోగుల రాంబాబు, ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ సత్యనారాయణ, ఆర్ఆర్‌డిసిఎ ఛీఫ్ పేట్రోస్ కృష్ణారెడ్డి, సిఎటిఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ శోబన్‌రాజ్‌లు పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో భాగంగా మొదటి రోజు పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సాయిఈశ్వర్, హేమంత్ (పెద్దపల్లి), జయప్రసాద్, సాగర్, ఎస్ ఆదిత్య, విశాల్, మహ్మద్ వసీం, ఎస్. నవీన్‌లు విజయం సాధించారని నిర్వాహకులు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఏసీపీ వెంకటరెడ్డి




జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా విద్యార్థుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన పెరగాల్సి ఉందని, అందుకోసం ప్రచారం నిర్వహిస్తున్నామని ఏసీపీ కె. వెంకటరెడ్డి అన్నారు. శనివారం బాచుపల్లి ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ నుండి 10 కిలోమీటర్ల ట్రాఫిక్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ భద్రత ప్రాముఖ్యతపై యువతకు ఏసీపీ కె. వెంకటరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, పాదచారుల భద్రతపై ప్రభావ వంతమైన సందేశాల ద్వారా అవగాహన కల్పించడం ఈ ర్యాలీ లక్ష్యమని తెలిపారు. అనంతరం ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అను సింగ్ మాట్లాడుతూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అమూల్యమైన సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. వారి ప్రమేయంతో మా విద్యార్థులు సమాజంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించడానికి మేము చేస్తున్న ప్రయత్నాల ప్రభావాన్ని పెంచుతుందన్నారు.

# వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వృక్షార్చన పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో శ్యామల రాజు , హైదర్ నగర్ డివిజన్ సుబ్బరాజు , మియాపూర్ డివిజన్ శ్రీనివాస్, రోజా , శేరిలింగంపల్లి డివిజన్ రవియాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నాని ప్రజలు అందరూ తమ వంతు సహకారం తనకు అందచేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ తెలిపారు. శనివారం ఆమె, డివిజన్ పరిధి లోని న్యూ మీర్జాలగూడ దర్గా సమీపం లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనుల ను మల్కాజిగిరి సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణా లను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసు కుంటూ, ఈ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావా లని సూచించారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, మురికివాడల్లో నెలకొన్న సమస్య ల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు. గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ఏకైక ధ్యేయమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి, బీఆర్ఎ స్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివి జన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ముందు తాత్కాలిక షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న జిహెచ్ఎంసి

▶▶ షెడ్డు నిర్మాణానికి వేసిన పిల్లర్ కూల్చివేత
▶▶ అధికారుల తీరుపై ఆలయ కమిటీ, భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధుల ఆగ్రహం
▶▶ అధికారుల తీరును ఖండించిన ఆలయ కమిటీ, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పాలకవర్గం భక్తుల సౌకర్యార్థం తాత్కాలికంగా ఏర్పాటు చేయాలనుకున్న షెడ్డు నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అధికారులు అడ్డుకున్నారు. కాలనీ వాసులకు, స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీడ కోసం ఏర్పాటు చేయాలనుకున్న చిన్న షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడం హేయమైన చర్య అని దేవాలయ కమిటి ప్రతినిధులు, భక్తులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఖండించారు. కాలనీలలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా కూడా పట్టించుకోని అధికారులు, కేవలం భక్తుల సౌకర్యార్థం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వేయాలనుకున్న షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాకపోకలు తక్కువగా ఉండే దేవాలయం ముందు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలనుకున్న షెడ్డు నిర్మాణానికి సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులుల అభ్యంతరం చెప్పడం తగదన్నారు. కాలనీ వీధుల్లో ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగే విధంగా ర్యాంపులు, కార్ల పార్కింగ్ కోసం షెడ్డు వేసుకుంటే లేని అభ్యంతరం భక్తుల నీడ కోసం వేసే షెడ్డు నిర్మాణం పట్ల రావడం బాదాకరమన్నారు. ఈ విషయం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కాలనీ వాసులు తాము చర్చించుకుంటున్న తరుణంలో జిహెచ్ఎంసి వారు షెడ్డు నిర్మాణం కోసం వేసి పిల్లర్‌ను కూల్చి వేయడం హేయమైన చర్య అని దేవాయలం కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రదాన కార్యదర్శి సత్యనారాయణ, శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ అశోక్‌కుమార్‌గౌడ్, అనూప్ చక్రవర్తి, విహెచ్‌పి ప్రతినిధులు యాదగిరిరావు, గణేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ బిల్లును మాల మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డుకోవాలి

ద్రోహులుగా మిగలొద్దు : మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, వి ఎల్ రాజు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఎస్సి వర్గీకరణ బిల్లును, తెలంగాణ అసెంబ్లీ లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలను, న్యాయమైన తిరుగు బాటు ద్వారా అడ్డుకోకపోతె, మాలజాతికి భవిషత్తు లేదని, భానిసత్వం తప్పదని, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, డా.వి ఎల్ రాజు, తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జె ఎన్ రావు, భేగరి చంద్ర శేఖర్ లు పిలువు నిచ్చారు. శనివారం, కేంద్రం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్ హక్కుల రక్షణ కోసం పోరాటం చేస్తున్నామని, కాంగ్రెస్ మాల మంత్రులు, ఎమ్మెల్యే వివేక్ అనుచరులైన కొంతమంది మాల సంఘాల జె ఏ సి ల పేరుతో చలామనిలో ఉన్న ఎజెంట్ల ద్వారా మాలల ఉద్యమాన్ని, శక్తిని, భలహీనపర్చి నిర్వీర్యం చేయడానికి సి ఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నారని రా జు ఆరోపించారు. మఖ్యమంత్రి, ఎస్సి సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఉపయోగలేదని వి ఎల్ రాజు స్పష్టం చేసారు. మర్చిలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ కు చట్టభద్దత కల్పించడానికి జరుగుతున్న కుట్ర ను మాల ప్రజా ప్రతినిధులు అడ్డుకోవాలని, లేని యెడల మాల సమాజం వారిని క్షమించదని, ద్రోహులుగా చరిత్ర లో మిగిపోతా రని ఆయన హెచ్చరించారు. మాల జాతిని తాకట్టు పెట్టి మంత్రులు, ఎమ్మెల్సీ పదవులు పొందడానికి సి ఎం ముందు మోకరిల్లిన మాల ఎజెంట్ల పట్ల జాతి అప్రమత్తగా ఉండాలని హెచ్చరించారు.

# దత్తాత్రేయ ఆలయ విగ్రహానికి రూ.50వేలు విరాళం అందజేసిన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో శనివారం దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరిహర క్షేత్రంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయంలో హోమం భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. తరచూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకుడు, ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డిని రమేష్ అభినందించారు. ఈ మేరకు తన వంతుగా ఆలయ అభివృఎద్ధికి నిర్మాణానికి రూ. 50 వేలను రమేష్ ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాది రెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము మనోజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ ప్రెసిడెంట్ కృాఎష్ణ రాజ్ పుత్, శివ చౌదరి, జగదీష్, సంతోష్, సంధ్య ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గం నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(143) కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగరాజు యాదవ్, కోశాధికారిగా సదా మహేష్ లను నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అల్ల నారాయణ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.మారుతి సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు త్వరలో మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ కోసం గత పది సంవత్సరాలుగా టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. కూకట్ పల్లిలో అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా, వారి సమస్యల పరిష్కారానికి మన యూనియన్ తరవున కృాఎషి చేయాలని కోరారు.

# సంగీత దర్శకుడు తమన్‌కు కారును బహుమతిగా ఇచ్చిన బాలకృష్ణ



జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్: వరుసగా నాలుగు ఘన విజయాలు అందించిన సినిమాలకు సంగీత దర్శకుడిగా వ్యవహించి ఈ విజయాలలో కీలక పాత్ర పోషించిన ప్రఖ్యాత సంగీత దర్శకుడు తమన్ కు నందమూరి బాలకృాఎష్ణ పోర్షే కారును బహుమతిగా అందించారు. శనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆవరణలో తమన్ కు కారు తాళాలను బాలకృాఎష్ణ అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కారు డ్రైవర్ సీటులో స్వయంగా కూచొని మొదటి సారి కారును స్టార్ట్ చేసి కొంత ముందుకు స్వయంగా శ్రీ బాలకృాఎష్ణ నడిపారు. ఈ సందర్భంగా శ్రీ బాలకృాఎష్ణ మాట్లాడుతూ తమన్ ను నందమూరి తమన్ గా అప్యాయంగా సంభోదిస్తూ ఇరువురి కాంబినేషన్ లో వరుగా వచ్చిన అఖండ, వీర సింహా రెడ్డి, భగవంత్ కేసరి, డాకూ మహారాజ్ సినిమాలు ఘన విజయాన్ని అందుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. జయాపజయాలు దైవా దీనాలైనా మేమంతా ఒక సినిమాను కలసి చేసి ఫలితంగా కోసం ఆత్రుతగా ఎదురు చూసే సమయంలో విజయం లభిస్తే ఎంతో ఆనందం పొందుతామని అటువంటిది వరుసగా నాలుగు ఘన విజయాలు అందించిన డైరెక్టర్స్ అందరికీ కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా తమన్ కు తనకు మధ్య మంచి కెమిస్ట్రీ, వైబ్రేషన్ కుదిరినట్లే ఉందని ఒక తల్లికి పుట్టకపోయినా అభిరుచులు కలిశాయని అన్నారు.



గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలోఘనంగా పెళ్లి రోజు వేడుకలు నిర్వహించారు .కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ మహిళా మొర్చ నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ నిర్వహించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియచేసారు. వేడుకల్లో మహిళా నాయకులు విజయ లక్ష్మి, మంగమ్మ,స్వప్న, పూర్ణ, సంయుక్త రాణి, కృాఎష్ణ వేణి,అనుష తదితరులు పాల్గొన్నారు.



విజయ తెలంగాణ 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రివర్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు దేవేందర్ గౌడ్ గారి రచన అయినటువంటి విజయ తెలంగాణ తెలుగు మరియు ఆంగ్ల గ్రంథ ఆవిష్కరణ జలవిహార్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకుడు గౌనికాడి యాదయ్య. ఆయన మాట్లాడుతూ దేవేందర్ గౌడ్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బలమైన నాయకుడిగా ఎదిగి ఎనలేని సేవలు చేశారని, హైదరాబాద్ నడిబొడ్డున బీసీ నాయకులకు ఒక వేదిక ఉండాలని బీసీ సాధికారత భవన్ ని ఏర్పాటుచేసి బిసి నాయకులకు అండగా నిలుస్తున్నరాని, నేటి యువతరానికి ఆయన ఒక ఆదర్శ నాయకుడని, అభిమానాన్ని చాటేందుకు విజయ తెలంగాణ పుస్తక ఆవిష్కరణకు హాజరైనట్లు తెలిపారు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్



గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ లో గల బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క , ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాము లు నాయక్ లతో కలిసి పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్ పి విజయ రెడ్డి. కార్యక్రమంలో పలువురు శాసనసభ్యుల తో పాటు బంజారా సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హైదరాబాద్ / మేజర్ న్యూస్ :

# బంజారాల అభ్యున్నతికి పాటుపడిన సేవాతత్పరులు



అమీర్ పేట,మేజర్ న్యూస్: బంజారాల అభ్యున్నతికి పాటుపడిన సేవాతత్పరులు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ లో ఉన్న గుడిని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంజారాలకు ఆధ్యాత్మిక చింతనను చేరువ చేసింది సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు.వారి అభ్యున్నతి కోసం ఎన్నో మార్గదర్శకాలను రూపొందించారన్నారు.ఆయన చూపిన దారితో కుల,మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ జీవించాలని అభిప్రాయపడ్డారు.అనంతరం బాపూనగర్ బస్తీలో పర్యటించగా స్థానికులు పలు సమస్యలను కోట నీలిమకు తెలియజేశారు. విద్యుత్ స్తంభాన్ని మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వ పెద్దలు ఓట్లను దండుకొని బాపూనగర్ వాసుల సంక్షేమాన్ని మరిచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంత మంచినీరు,రోడ్డు వసతులు మెరుగుపరచుకోవడమే కాకుండా,అక్రమ నిర్మాణలను అద్దుకొని మంచి బస్తీగా పేరు తెచ్చుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బాలూ నాయక్, ప్రతాప్ నాయక్,పిక్కీ బాయి,కృాఎష్ణకుమార్,కునాల్ సింగ్,అమర్ సింగ్,గణేష్,రాజు నాయక్, స్వరూప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం మెప్పు కోసమే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీపై విమర్శలు

### ప్రధాని మోదీని కుల పరంగా విమర్శించడం ముఖ్యమంత్రికి తగదు ★బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ప్రధాని మోదీని కులపరంగా విమర్శించే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి అన్నారు. దేశాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపిస్తూ, ప్రపంచంలో భారత్కు మంచి గుర్తింపు తెస్తున్న ప్రధాని మోదీని కులం పేరుతో విమర్శించడం అనుచితమని అన్నారు. రాష్ట్ర ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పివుచ్చుకోవడానికే , రేవంత్ రెడ్డి ఈ విధమైన విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అవినీతి కుంభకోణాలకు తావు లేకుండా, అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందుతున్న ప్రధానిని చూసి ఓర్వలేకనే ఆయన తన స్థాయికి దిగజారి విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ కుల ప్రస్తావన ఎప్పుడూ తేలేదని, ఆయన కులం గురించి రేవంత్ రెడ్డికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాని మోదీని విమర్శించడం అంటే దేశంలోని మెజార్టీ బీసీలను విమర్శించడమేనని ఆరోపించారు. బీసీలంతా రేవంత్ రెడ్డి పై తిరుగు బాటు చేయాలని పిలువునిచ్చారు. సీఎం నోరు అదువులో పెట్టుకోకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెప్పు పొందడానికే రేవంత్ రెడ్డి దిగజారి ప్రధాని మోదీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రధాని మోదీకి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# Iపర్వత్‌నగర్‌లో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ మినీ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరిస్తూ హింస పాపమని, మత్తు ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుషుడయ్యారని, బంజారా ఆరాధ్య దైవంగా ధర్మాన్ని గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావించారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షుడు బద్రు నాయక్, జనరల్ సెక్రటరీ భాస్కర్ నాయక్, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాహిద్ షరీఫ్ బాబా, టిఆర్ఎస్ రాజు, కొండం శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, బ్రహ్మ, మాధవచారి, రామారావు, రామ్‌చందర్, లింగం తదితరులు పాల్గొన్నారు.




# గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉందని అన్నారు. 1976లో ఇందిరమ్మ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు.రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీదే అని.దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది,అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరమల్ల వీరేందర్ గౌడ్, కృాఎష్ణా గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్, కె.రాంబాబు, తిరుపతి,యాలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్, ప్రభాకర,రెహమాన్,గోపాల్ నాయక్,బాలు నాయక్,శివ,రవి,తండా ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం ప్రశాంత్‌నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల కోరిక మేరకు మంజూరు చేయించిన ఓపెన్‌జిమ్‌ను ఏ స్థలంలో ఏర్పాటు చేయాలనే విషయంపై కాలనీ వాసులతో చర్చించారు. కాలనీ వాసుల కోరిక మేరకు జిమ్ ఏర్పాటును త్వరితగతిన పూర్తిచేయాలని జిహెచ్‌ఎమ్‌సి సిబ్బందికి కార్పోరేటర్ సూచించారు.

## భగీఖానా బస్తీలో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్, భగీఖానా బస్తిలో జరుగుతున్న ప్రజాభివృాఎద్ధి పనులను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న సీవరాజ్ , వాటర్ వర్క్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. కాంట్రాక్టర్ నాణ్యతతో పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, అశోక్, ప్రభాకర్, జయరాజ్ ,నదీమ్ అలీ , బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు

# కొండాపూర్‌లో అక్రమ నిర్మాణాలు సీజ్ చేసిన అధికారులు




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అంతస్తులపై అంతస్తుల నిర్మాణాలు చేసిన పలు భవనాలను శనివారం శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్ ఇబ్బందితో కలిసి నాలుగు భవనాలను సీజ్ చేశారు. కాలనీలో మొత్తం 36 భవనాలను గుర్తించినట్లు, ఇప్పటికే నోటీసులు సైతం అందజేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సందర్భంగా హెచ్చరించారు.



# బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

- మంత్రి వర్గ విస్తరణలో బంజారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రజా నాయకుడు ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి
- శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃబంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ సేవా లాల్ మహారాజ్ చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి బంజారా సోదరులకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 20 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవంగా పూజించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అందరిని ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే నినాదంతో ఒక తాటిపై నడిపించి జీవన విధానాన్ని బోధించిన ఆధ్యాత్మిక యోదుడు అని కొనియాడారు. అందరి మంచి కోరే అమాయకులైన బంజారాలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా కూడా నేటికి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ఇప్పటికి బంజారాలకు తండాల్లో, గూడాల్లో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడడంలో మంజారాల కృషి ఎంతో ఉందని ఫలితంగా మంత్రి వర్గ విస్తరణలో భాగంగా బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా సూర్యనాయక్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. అనునిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటు అనేక సమస్యలపై పోరాడుతూ, బంజారాల అభ్యున్నతికి, బంజార సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తు ప్రజా నాయకుడిగా పేరు పొందిన ఎం.ఎల్. ఏ నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని, తద్వారా వెనుకబడిన బంజారా బిడ్డలు అన్ని విధబూల అభివృద్ధికి నోచుకునే అవకాశం ఉంటుందని సూర్య నాయక్ ఆకాంక్షించారు.



## ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజును పురస్కరించుకొని అత్యాధునిక పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసియును ప్రారంభించిన బాలకృష్ణ





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజు ను పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ లో సరికొత్త పీడియాట్రిక్ ఐ సి యు, వార్డును ప్రారంభించారు. నేటి ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ నందమూరి బాలకృాఎష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వార్డు తో పాటూ పి ఐ సి యూ ను రోగులకు అందుబాటులోనిక తెచ్చారు. కేవలం క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా సహాయ నిధిని నేడు బాలకృాఎష్ణ ప్రారంభించారు. ఈ నిధి ద్వారా పేదవారైన చిన్నారుల చికిత్స కోసం ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృాఎష్ణ మాట్లాడుతూ నేటి చిన్నారులకు విద్య, వైద్యం అందించడం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారులకు క్యాన్సర్ వస్తే మొత్తం కుటుంభం తల్లడిల్లిపోతుందని అలాంటి వారికి అవసరమైన అత్యాధునిక చికిత్స అందించడంలో హాస్పిటల్ ఎల్లవేళలా ముందంజలో ఉందని వివరించారు. 12 పడకలతో ప్రారంభమైన పీడియాట్రిక్ వార్డుల నేడు 120 పడకల వరకూ పెంచడం జరిగిందని చెప్పారు. సాధారణ కీమోథెరపీ నుండి అత్యాధునిక బి యం టి సదుపాయం వరకూ నేడు హాస్పిటల్ లో అందుబాటులోనికి తీసుకొని వచ్చామని షుమారు 200 వందలకు పైగా బి యం టి చికిత్సలు క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారులకు అందించామని వివరిస్తూ ఇది దేశంలోనే అత్యధికమని చెప్పారు. నానాటికీ పెరుగుతున్న రోగుల సంఖ్యను దృాఎష్టిలో ఉంచుకొని హాస్పిటల్ ను విస్తరిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంతంలో సరికొత్త హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించుకోనున్నామని వెల్లడించారు. నేడు హాస్పిటల్ ప్రారంభించిన చిన్నారుల ప్రత్యేక నిధి అవసరాన్ని ప్రస్థావిస్తూ నానాటికీ పెరుగుతున్న చిన్నారుల క్యాన్సర్ కేసులను దృాఎష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక నిధిని ప్రారంభిస్తున్నామని చెప్పారు. దాతలు ఈ నిధికి తోడ్పాటు అందించి తద్వారా చికిత్స కోసం ఎదురుచూస్తున్న చిన్నారులకు సహయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## అణగారిన వర్గాల అవిశ్రాంత పోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సిపిఐ అగ్రనాయకులు, మాజీ ఎంపి బొమ్మగాని ధర్మబిక్షం సమ సమాజమే లక్ష్యంగా, అణగారిన వర్గాల్లో చైతన్యం రగిలించిన అవిశ్రాంత పోరాట యోధుడని పలువురు సిపిఐ నాయకులు కొనియాడారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యాలయం, మగ్ధూంభవన్లో శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సిపిఐ నాయకులు మాజీ ఎంపి బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , తెలంగాణ రాష్ట్ర గీతపనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్యపద్మ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తకెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఖ్రి వెంకటస్వామి, ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, తెలంగాణ రాష్ట్ర గీత పని వారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలుగౌడ్, రాష్ట్ర సమన్వయ అధ్యక్షులు నాగ భూషణం, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృాఎజన, ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ ప్రధాన కార్యదర్శి సదానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ … ధర్మబిక్షం అంటేనే మిలిటెంట్ ఉద్యమాలకు పెట్టింది పేరని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన కీలక భూమిక పోషించిన ధీర కమ్యూనిస్టు అని కొనియాడారు. కులాల పేరుతో కాకుండా చేతి వృాఎత్తిదారులైన బిసి, ఎస్సి అణగారిన వర్గాలలో చైతన్యం రగిలించి వారి అభ్యున్నతికి బాసటగా నిలిచారని చెప్పారు. సూర్యపేట కేంద్రంగా ఆనాడే హాస్టళ్లను తెరిచి అనేక మందికి చదువుకునేందుకు అవకాశం కల్పించారని, ఆయన శిష్యులే అన్ని రాజకీయ పార్టీల్లో ప్రస్తుతం కీలక నేతలుగా ఉన్నారని తెలిపారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ… ధర్మబిక్షం వ్యక్తి కాదని ఒక సంస్థ అని అన్నారు. ధర్మబిక్షం ఎంపిగా, ఎంఎల్ఏగా ప్రజా నేతగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగే ఉన్నారని కొనియాడారు. పశ్యపద్మ మాట్లాడుతూ, తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప నాయకుడని నివాళ్లు అర్పించారు.తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ మహానాయకులు ధర్మబిక్షం ఆశయాలను కొనసాగించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, దానిని సాధించడమే ఆయనకు తాము ఇచ్చే నివాళ్లి అని అన్నారు. మఖ్రి వెంకట స్వామి మాట్లాడుతూ, ఓ రాజకీయ నాయకుడు అంటే ఏలా ఉండాలో విలువలను నేర్పిన నాయకుడు ధర్మబిక్షం అని అన్నారు. సాయిల్ గౌడ్ మాట్లాడుతూ, గీత పనివారాల కోసం అవిశ్రాంత పోరాటాలను నిర్వహించి, వారికి అనేక హక్కులను సమకూర్చిపెట్టిన గొప్ప నాయకుల అని కొనియాడారు. సృాఎజనా మాట్లాడుతూ, ఉద్యమాలకు నిలువుట్టద్దం ధర్మభిక్షం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి మారుపాక అనిల్ ,ఆర్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.వేణు, ఇసిఐఎల్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పటేల్‌కుంట పార్క్‌లో నీటీ సౌందర్యం కోసం బోరు ఏర్పాటు

– కార్పొరేటర్ మాధవరం రోజా దేవి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృాఎద్ధి పనులలో భాగంగా శనివారం పార్క్ లో నీటి సౌకర్యం కోసం ప్రజలకు సంబంధించి బోరు వేస్తున్న పనులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులుతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పడిగేశ్వరరావు, చెన్నారావు, రవీందర్ రావు పాల్గొన్నారు.

## తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 5వ మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :తెలంగాణ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ యూనియన్ 5వ మహాసభ ఈనెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ మేరకు శనివారం ఎల్బీనగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు ముఖ్య అతిథిగా హాజరై యూనియన్ 5వ మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ అనేక సమస్యలతో సతమవుతమవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ డెలివరీ వర్కర్స్ లకు కనీస వేతన చట్టాలను అమలు చేయాలన్నారు. డీలర్లు డెలివరీ వర్కర్స్ కు కనీస వేతనాలతో పాటు, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభ ఈ నెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనం చట్టాన్ని అమలు చేయాలి. వారాంతవు, పండుగ సెలవులను తప్పనిసరి ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈఎస్ఐ. పీఎఫ్ సౌలభ్యం కల్పించాలి. 5 లక్షల ఆరోగ్య బీమా, 50 లక్షల ప్రమాద బీమా కల్పించాలి. ఆటో రిక్షాలు ఏజెన్సీ లే ఇప్పించి వాటి నిర్వహణ బాధ్యత కూడా తీసుకోవాలి వంటి డిమాండ్లను ఈ మహాసభలో తీర్మానించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ పెద్ద సంఖ్యలో హాజరై 5వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కే.వీ గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గోర శ్యామ సుందర్ గౌడ్, అలయన్స్ ఫర్ బీసీస్ అధ్యక్షులు విశ్వనాధుల పుష్పగిరి, మారోజు రామన్న, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్, తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య, ఉపాధ్యక్షులు ఎం.డి యూనిస్, నర్సింగరావు, అజయ్ రెడ్డి, ఆశిక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో నూతనంగా ఏర్పాటు చేసిన మైత్రి ఆఫీస్ ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్, కిషన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బోరబండలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడులు



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేసించి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వాంకడోత్ కుమార్ పవార్ మాట్లాడుతూ నాడు బ్రిటిషర్ల అరాచకాలను ఎదిరించిన గిరిజన యోధుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జూబ్లిహిల్స్ కన్వీనర్ గంగరాజు, డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్, చంద్రమోహన్, గణేష్‌రెడ్డి షర్మిల జాదవ్, తగండిపల్లి లక్ష్మన్, శరణ్‌రెడ్డి విజయ్, రవి, రాజు, గోపాల్, ఎస్ఆర్‌నగర్ ఎసిపి వెంకటరమణ, సిఐ శంకర్ పాల్గొన్నారు.

## కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..కార్పోరేటర్ స్వర్ణరాజ్



కాప్రా,మేజర్ న్యూస్..డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తానని స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి పేర్కోన్నారు.శనివారం కాప్రా డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ పేజ్-1లో వాటర్ వర్కు ఎఈ రోహిత్ కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా తమ కాలనీలో త్రాగునీరు,భూగర్బ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కాలనీ వెల్పేర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పోరేటర్ నూతన త్రాగునీరు,భూగర్బ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ రెసిడెన్షియల్ వెల్పేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గోన్నారు.

## వైభవంగా శ్రీశ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీశ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవంలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వేద పండితుల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీశ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. దైవ సన్నిధిలో భక్త జనాలు అధికంగా ఉండడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఠాకూర్ రాజేందర్ సింగ్, ఉపాధ్యక్షులు గోనె బల్వంత రెడ్డి, కూన రాంచందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నల్ల లింగంగౌడ్, జాయింట్ సెక్రెటరీ కారింగుల శివరాజ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, జయశంకర్ గౌడ్, ట్రేజరర్ కూన శ్రీరాములు గౌడ్, సభ్యులు ప్రతాప్ యాదవ్, రామచంద్ర ముదిరాజ్, శ్రీరాములు, కృాఎష్ణ స్వామి, శ్రీనివాస్, బలరాం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ డా. రవికుమార్‌ను సత్కరించిన టి.ఎన్.జి.ఓ.నిలోఫర్ యూనిట్ నూతన కార్యవర్గం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.నిలోఫర్ ఆసుపత్రి యూనిట్‌కు నూతనంగా జరిగిన ఏన్నికల్లో యూనిట్ అధ్యక్షులుగా గోపాలకృష్ణ,కార్యదర్శి జోయల్‌ల ప్రతినిధి బృందం శుక్రవారం నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎన్.రవికుమార్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ పావనీ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. రవికుమార్‌కూడ నూతన యూనిట్ ప్రతినిధులందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు.

## బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్

### మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని, హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలిపిన గొప్ప మహనీయుడని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో రాజీవ్ గృాఎహకల్పలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక భోజ్ పూజలు నిర్వాంచించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న గిరిజనులను ఒక తాటికి తీసుకొచ్చి వారి అభ్యున్నతకి ఎనలేని కృాఎషి చేసిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంజార సేవా సంఘం సభ్యులు రవీందర్ నాయక్, రామ్ చందర్ నాయక్, భాను నాయక్, శంకర్ నాయక్, బాలాజీ నాయక్, మల్లయ్య నాయక్, సోమ్మలా నాయక్, నాయకులు కుమార్ రెడ్డి, ముత్యాలు, రాజీవ్ గృాఎహకల్ప యువ నాయకులు తొంటా చందు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లాటిన్ క్వార్టర్స్ 3వ ఎక్స్‌క్లూజి ప్రారంభం






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : నటి తేజస్వి మదివ ఈ కొత్త స్టోర్ లాటిన్ క్వార్టర్స్ విస్తరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, శరత్ సిటీ మరియు పంజాగుట్టలోని నెక్స గల్లేరియా మాల్లో విజయవంతమైన అవుట్లెట్లను అనుసరించి, నగరంలో మూడవ స్టోర్తో హైదరాబాద్లో దాని ఉనికిని బలోపేతం చేసింది. దేశవ్యాప్తంగా 400+ స్థానాల్లో ఉనికిని కలిగి ఉన్నందున, లాటిన్ క్వార్టర్స్ యొక్క కొత్త స్టోర్ ఇప్పుడు అన్ని తాజా ఫ్యాషన్లను యాక్సెస్ చేయడానికి ప్రాంతం లోని పెద్ద ప్రజలకు అందుబాటులో ఉంది

## బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు ప్రముఖులు



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకట్ రెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మరణించడంతో శనివారం మెదక్ ఎంపి రఘునందన్ రావు,ఎమ్మెల్సీ,మేడ్చల్ మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు సైనిక్ పురి వారి నివాసంలో కుటుంభసభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా బండారి లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి,నీలంరెడ్డిలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా శివకుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ 4వ డివిజన్ నివాసులు జి. శివకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల దృాఎష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు. అనంతరం శివకుమార్ యాదవ్ ను సాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్ యాదవ్, పవన్, యోగేందర్, సుబ్బు, చంద్రశేఖర్, వెంకట్రావు, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆశ్రయం' నవల ఆవిష్కరణ




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః జీవితం విలువైనదని, ఎలాంటి సమస్యలు వచ్చినా మగవారైనా ఆడవారైన ధైర్యంగా నిలబడి ఎదుర్కొని జీవితాన్ని గెలవాలని ప్రముఖ రచయిత్రి శైలజామిత్ర అన్నారు. సమస్యలు ఉంటాయని వాటినుండి స్త్రీలు ఎలా బైటపడాలనేది ముఖ్యం ముఖ్యమని అన్నారు. ఆశ్రయం నవలలో రచయిత్రి అభాగ్యమహిళల జీవితాన్ని బాగు చేసిన తీరు గొప్పగా ఉందని అన్నారు. మగవారికైనా ఆడవారికైనా సమస్యలు ఉంటాయని జీవితాన్ని కల్సి ఎలా జీవించాలనేది ముఖ్యమని శైలజామిత్ర పేర్కొన్నారు. ఆడవాళ్ళు కు మగవాళ్ళ వల్ల ఏ కాలంలోనైనా అశాంతేనని ఆమె అన్నారు.అనాథ స్త్రీలను కాపాడటం, అభాగ్యులను కాపాడి ఓ ఆశ్రయం ఇచ్చి వారి జీవితాలను బాగు చేస్తుంది నవలలోని ప్రధాన నాయిక.సమాజం కోసం తన జీవితాన్ని గడిపి చివరికి ఆమె త్యాగాలకు, కృషికి ప్రభుత్వం గుర్తించి అవార్డు ఇవ్వడం కథ సుఖాంతమవుతుందని శైలజామిత్ర పేర్కొన్నారు.నవలలో సమకాలీనతకు సంబంధించిన ప్రజల జీవనప్రమాణాలను కొంత సరిచూసుకోవాల్సి ఉంటుందని ఏ రచయతకైనా అని ఆమె సూచించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ 'సాహిత్యవారం' శీర్షికన సాహితీకార్యక్రమం రవీంద్రభారతి అకాడమీ కార్యాలయంలో జరిగింది. షెహనాజ్ బేగం రచించిన 'ఆశ్రయం' నవల ఆవిష్కరణ సభ జరిగింది.ముఖ్యఅతిథి,ఆవిష్కర్తగా రచయిత్రి శైలజామిత్ర పాల్గొన్నారు.కవి డా.బిక్కికృష్ణ, కవి జెల్దివిద్యాధర్‌రావు,ఆడెపు లక్ష్మీపతి, అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి అతిథులుగా పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

## పాల్గొన్న నేషనల్ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ సభ్యులు జాతోతూ హుస్సేన్ నాయక్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో నేషనల్ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ మెంబర్ జాతోతూ హుస్సేన్ నాయక్,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ అని అన్నారు. సేవాలాల్ మహారాజు బంజారాల ఆరాధ్యదైవ మని హిందూ ధర్మం గొప్పతనం బంజరలాకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్వార్ స్వామి నాయక్,తిరుపతి నాయక్, సీతారాం, నాయక్,హనుమంతు నాయక్,దసరత్ నాయక్,గోపి నాయక్,మోహన్ నాయక్,లక్పతి నాయక్,దేవా నాయక్, రెడ్యా నాయక్,యూత్ అధ్యక్షుడు దినేష్ నాయక్, సచిన్, శివ,లక్ష్మణ్,సాయి,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# కౌటికె విఠల్ ఆధ్వర్యంలో.. ఆర్ఎస్ బ్రదర్స్- సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ జీవిత భీమా సంస్థలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా అత్యున్నత స్థాయిలో సేవలందిస్తూ, తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం అలవాటుగా చేసుకున్న కౌటికె విఠల్, శనివారం హైదరాబాద్ లో తన విలువైన పాలసీదారులు ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని వెయ్యిమంది తో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఈ భోజన కార్యక్రమంలో వెయ్యిమందికి పైగా భోజనం అందించి, వారు అందించిన దీవెనలు సిర్నా సువర్ణ లభించాలని కౌటికె విఠల్ ఆకాంక్షించారు. జన్మదినోత్సవాన్ని ఇతరులతో కలిసి భోజనం పంచుకునే విధంగా జరుపుకోవడం ద్వారా, పాలసీదారులకు శతాయుష్షు కలగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈరోజు ల్లో ఆకలితో గడిపే ఎంతో మంది ఉన్నారు, అలాంటి వారికి భోజనం అందించడంతో మానవత్వం చాటుతున్నారు. ఇప్పటివరకు 6000 మందికి పైగా భోజనం ఏర్పాటు చేయడం విశేషం. కౌటికె విఠల్ చేస్తున్న ఈ మహోన్నత కార్యక్రమం నిరంతరంగా కొనసాగాలని కోరుతూ భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ బ్రదర్స్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానులు రాజమౌళి, సిర్నా సువర్ణ, వారి కుమార్తె లలిత, ముఖ్య అతిథిగా టంగుటూరి రామకృష్ణ, నిజామాబాద్ నుండి ప్రత్యేకంగా కౌటికె శంకర్,ఆదిత్య ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కౌటికె విఠల్ కు పలువురు అభినందనలు తెలిపారు.



# వైదేహినగర్ శివాలయం వద్ద బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్ ప్రారంభం

- నాణ్యత నమ్మకంతో మంచి వ్యాపారం కార్పోరేటర్
- బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్ యాజమాన్యం శుచి, శుభ్రత పాటించి స్వచ్ఛమైన ఆహార పదార్ధాలను వినియోగదారులకు అందించడం ద్వారా మంచి పేరు ప్రతిష్టలు పొందాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ శివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్ ను కార్పోరేటర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని ఉన్నతులుగా ఎదగాలన్నారు. మిఠాయి బండార్ నిర్వాహకులు మునిరామ్ జీ, పవన్ జీలు మాట్లాడుతూ స్వచ్ఛమైన నేతి మిఠాయిలతో పాటు పౌష్టికాహారమైన స్వచ్ఛమైన డ్రైఫ్రూట్స్‌ను, శుచి, రుచికరమైన ఛాట్ మసాల పదార్ధాలను కాలనీల వాసులకు అందించాలనే సంకల్పంతో బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కిషన్‌రావు, శివరామ్ ప్రసాద్, కోటేష్, బిజెపి నాయకులు రవీందర్‌రెడ్డి, విష్ణువర్దన్‌రావు, విష్ణువర్దన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, మహేందర్‌రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతిని జాగృతం చేసిన గొప్ప సంఘసంస్కర్త సేవాలాల్ మహారాజ్ : హనుమంతరావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : గిరిజన జాతుల కొరకే కాకుండా హిందూ ధర్మ పరిరక్షకుడిగా జాతిని జాగృాఎతం చేసిన గొప్ప సంఘసంస్కర్త సేవాలాల్ మహారాజ్ అని తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ ఆచార్య కె. హనుమంతరావు అన్నారు. శనివారం తెలుగు వర్సిటీలో ఏర్పాటు చేసిన 286 సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలను హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస, మతసామరస్యం, దైవచింతనలతో కూడిన తాత్విక ధర్మ ప్రబోధనలను పంచిన ఆధ్యాత్మిక మార్గదర్శకుడు సేవాలాల్ మహారాజ్ అని గుర్తు చేశారు. బంజారా సమాజంలో ఆనాటి మూఢనమ్మకాలను తొలగించడానికి జంతుబలిని వ్యతిరేకించి, దుర్వేసనాలకు దూరంగా ఉండాలని, అహింస మార్గాన్ని పాటించాలని హితబోధ చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. అనంతరం డా. రాధా సారంగపాణి మాట్లాడుతూ బంజారా తెగను ఐక్యపరుస్తూ, సామాజిక, ఆర్ధిక స్వావలంబన సాధించే మార్గాలను సంత్ సేవాలాల్ చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ బాలాజీ నాయక్, సాయి కుమార్ నాయక్, డా.విజయ్ పాల్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.





**హంగామా :** రాంనగర్ కార్పొరేటర్ కే.రవి చారి పుట్టిన రోజు వేడుకలు హంగామా గా జరిగాయి. బీజేపీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి వేడుక చేశారు.కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేశారు.శాలువాలు పూలదండలతో కార్పొరేటర్ పై తమ అభిమానం చాటుకున్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నందనవనంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నందనవనం కాలనీ హనుమాన్ దేవాలయం సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,శివ నాయక్, సచిన్ నాయక్ ,రవి నాయక్ ,వెంకటేష్ ,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ శనివారం తెలంగాణ పీసీసీ చీఫ్.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు క్యాలెండర్ ను మహేష్ గౌడ్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులను ఆయన ఈ సందర్భంగా వారి సామాజిక సేవా స్ఫూఎహను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్న యువత వారి విశిష్ట సేవలను తప్పక గుర్తింపు ఇస్తుందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శరత్,వినోద్,కృాఎష్ణ,వంశీ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన

# నిత్య కృషి సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్



### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు, బంజారా/లంబాడాల ఆరాధ్యదైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ అని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజేఆర్ నగర్ లో జరిగిన జయంతి వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృాఎషి చేయాలి అని అన్నారు. భారత సాంస్కృాఎతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్, దేశం పట్ల ధర్మం పట్ల ఆయన ఎన్నో సేవలుచేసారని కొనియాడారు. దేశంకోసం , హిందు ధర్మంకోసం, ఆయన సేవలు మరువలేనివి అన్నారు. అదేవిధంగా గిరిజనుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృాఎషి చేశారు అని అన్నారు. సేవాలాల్ మహరాజ్ మానవ మాతృాఎడు కాదు అని దైవంతా సంబుతులని అన్నారు.గిరిజనుల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన నిత్య కృాఎషి వలుడు అని, గిరిజనులు మంచి చదువులు చదువుకొని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చెందలని ఆశించిన మహానుభావుడు అని అన్నారు. దేశ ప్రజలు ముఖ్యంగా యువత ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని తెలియచేశారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృాఎతి ఆరాధన, ఆధ్యాత్మిక దృా ఎక్పథం, సామాజిక సాంస్కృాఎతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం వారు చేసిన కృాఎషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా లంబాడా వర్గాలకు అనేక అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఆర్ నగర్ మసీదు వీధిలో కార్పొరేటర్ పర్యటన

## కరెంట్ మీటర్లు, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా: కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ముస్లిం సోదరుల అభ్యర్థన మేరకు బీజేఆర్ నగర్ మసీదుకు అవసరమైన మూడు కరెంట్ మీటర్లతో పాటు, ఈ వీధిలో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన, అధికారులతో కలిసి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ మసీదు వీధిలో పర్యటించారు. మజీద్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న మసీదుకు మూడు కరెంట్ మీటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కార్పొరేటర్ ప్రేమ్ కుమా ర్, ఎలక్ట్రికల్ ఏడిఈ చంద్రశేఖర్ లకు వినతి పత్రం సమర్పించారు. అలాగే మజీద్ ఎదుట రోడ్డు, డ్రైనేజీ సమస్యలు ఏర్పాటు చేయాల ని, చాలా కాలంగా ఈ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, ఇకనైనా పరిష్కరించాలని కమిటీ సభ్యులు కోరారు.దీనికి సానుకూలం గా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. మజీద్ కమిటీ సభ్యులు తన దృాఎష్టికి తీసుకు ని వచ్చిన సమ స్యలన్ని సాధ్యమైనంత



త్వర లో పరిష్కరిస్తానని హామీనిచ్చారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు,కిషోర్, మజీద్ కమిటీ సభ్యులు వాజిద్ అలీ, రఫిక్, అజ్మత్, లక్మల్, జహీదుద్దీన్, మహబూబ్, ఖబీర్ తదితరులు పాల్గొన్నారు

# కమలానగర్‌లో పర్యటించిన డిప్యూటీ మేయర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం కమలానగర్ కాలనీ లో శనివారం జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీ లతశోభన్‌రెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ కేశవ్ హేమంత్ పాటిల్, డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్యలు పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో ప్రధానంగా పలు వీధుల్లో బిటి రోడ్లు నిర్మించి చాలా కాలం గడవడంతో రోడ్లన్ని ధ్వంసమై కాలనీ వాసులు అవస్తలు పడుతున్నారని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుపుతున్నాయని తెలిపారు. కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజన్ సభ్యులు, సంక్షేమ సంఘాల సభ్యులు తమ తమ సంఘ భవనాల నిర్మాణం కోసం డిప్యూటీ మేయర్ కు విజ్ఞప్తి చేశారు. కమలానగర్‌లో ప్రస్తుతం ఉన్న గ్రంథాలయంలో డే కేర్ సెంటర్, చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్, కాలనీ వాసుల అవసరాలకు ఉపయోగించడంతో డే కేర్ సెంటర్‌కు వచ్చే మహిళలకు ఇబ్బందికరంగా మారుతుందని వివరించారు. స్పందించిన డిప్యూటీ మేయర్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జోనల్ కమీషనర్‌కు సూచించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కళ్లెం మాట్లాడుతూ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపిన సమస్యలన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని, హయత్‌నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం మూలంగా మౌళిక వసుతల కొరత చాలా ఉందని, డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్‌ను కోరారు. కార్యక్రమంలో భాగంగా మాచవరం వెంకటేశ్వర్లు వారి ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసిన కుట్టు మిషన్లను మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు డిప్యూటీ మేయర్, కార్పోరేటర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈ నీలిమ, ఎఇ హేమునాయక్, బిజెపి మాల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీను, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టి.వి రావు, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మోతె పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## భరత్‌గౌడ్ భారీ ర్యాలీ

ః భారతీయ జనతాపార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులుగా భరత్‌గౌడ్ ప్రమాణ స్వీకారం చేసారు. పెద్ద ర్యాలీగా కార్యకర్తలు వేడుక నిర్వహించారు. ముషీరాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రమాణస్వీకా రోత్సవానికి పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు తరలి వచ్చారు.

**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ప్రాణహాని ఉంది.. కాపాడండి





హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రాణ హాని ఉంది కాపాడండి అంటూ ఇద్దరు వ్యక్తులు వనస్థలివురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలివురం పీస్ పరిధి లోని అగమయ్య కాలని సర్వే నెంబర్ 1పి, 2పి, 3 పి రాజమ్మ గాయత్రి ఎన్క్లావ్ చింతల కుంట సాహెబ్ నగర్ కుర్దు విలేజ్ లోని మా యొక్క భూమిని గాయత్రి డెవలపర్స్ వారికి 1669గజాల భూమి విషయమై గాయత్రి డెవలపర్ పార్టనర్ అయిన వినా రెడ్డి భూమిని మాకు అమ్మాలని సాయికిరణ్, అరుణ్ సాయి ల పై కొన్ని రోజులుగా తీసుకువస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. వారి భూమి యొక్క డాక్యుమెంట్స్ కోర్టులో సబ్మిట్ చేయటంతో నాట్ టు ఇంటర్ ఫియర్ అని కోర్టు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడు పర్మిషన్ తీసుకుని కన్స్ట్రక్షన్ చేస్తున్నవుడు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు శనివారం ఉదయం మా భూమి వద్దకు వచ్చి విచక్షణ రహితంగా ఫిర్యాదుదారులను కొట్టి చుట్టూ పెట్టిన ప్రహరిని కూల్చివేయటం జరిగిందని, వెంటనే 100డైల్ చేయటంతో పోలీస్ వారు అక్కడికి వచ్చేవరకు అక్కడికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు పారిపోవటం జరిగింది. ఈ విషయం పై వనస్థలివురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా 1169 గజాల భూమి ని కబ్జా చేయడానికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు మా వెనకాల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంరెడ్డి దామోదర్ ఉన్నాడని, మాదీ కాంగ్రెస్ ప్రభుత్వం అని బెదిరింపులకు పాల్పడ్డారని బాధితులు మీడియాకు తెలిపారు.

## జంతు బలిని సంత్ సేవాలాల్ వ్యతిరేకించారు

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:జంతు బలిని సంత్ సేవాలాల్ మహారాజ్ వ్యతిరేకించారని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ లో శనివారం నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బంజార సంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహనీయులు సంత్ సేవాలాల్ అని కొనియాడారు.జంతు బలిని వ్యతిరేకించి బంజారాల్లో శాకాహారాన్ని ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు.తద్వారా వారికి సాత్వికమైన,స్థిరమైన జీవన విధానం అలవరిచారన్నారు.అంతేకాకుండా ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు తీసుకురావడం,మత మార్పిడులను అరికట్టడం వంటివి చేశారన్నారు.అటువంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను పండుగలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అమీర్ పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్,నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ,శేఖర్,ప్రకాష్ గౌడ్, బలరాం,నిర్వహకులు హరిసింగ్, గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# మూట్ ట్రిబ్యునల్ పోటీలు చట్టపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి

– తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్




హైదరాబాద్ / మేజర్ న్యూస్ :మూట్ ట్రిబ్యునల్ పోటీలు చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులకు చట్టపరమైన నైపుణ్యాలను అభివృ్ఎద్ధి చేస్తాయని తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ తెలిపారు. గన్ ఫౌండ్రీ, బిర్లా ప్లానిటోరియం, భాస్కర ఆడిటోరియంలో శనివారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ 4 వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు 2025 నిర్వహించింది. దాదాపు 300 మంది క్వాలిఫైడ్ చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులు ఈ వృ ఎత్తిపరమైన పోటీలలో పాల్గొనగా ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్, హైదరాబాద్ జోన్, జ్యూడిషల్ సభ్యులు కె. నరసింహ చారి, అకౌంటింగ్ సభ్యులు మధుసూదన్ సాద్వియా జడ్జి లుగా వ్యవహరించారు. ఈ మూట్ ట్రిబ్యునల్ పోటీలను ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్, హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షులు విజయ్ పాల్ రావు ప్రారంభించగా జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు పతకాలు అవార్డు లను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ ఈ వృ్ఎత్తిపరమైన పోటీలను నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ, ఇది సీఏ, లా విద్యార్థులతోపాటు నిపుణులందరికీ ఇటువంటి పోటీలలో పాల్గొనడం ద్వారా వాదించడానికి మరియు వారి న్యాయపరమైన చతురతను పెంపొందించడానికి చక్కని అవకాశం ఇస్తుందని అన్నారు. ఈ పోటీలు అన్ని ముఖ్యమైన చట్టపరమైన నైపుణ్యాలను అభివృ్ఎద్ధి చేస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ప్రొఫెషనల్ నెట్వర్కను పెంచుతుందని, మరియు విద్యార్థులను న్యాయశాస్త్రంలో విజయవంతమైన కెరీర్కు సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. విజయ్ పాల్ రావు మాట్లాడుతూ... పన్ను చట్టాలు సాధారణ చట్టాలు కావని, టాక్స్ ఎక్స్పర్ట్ గా ఎదగడానికి సీఏ, లా విద్యార్థులు సుదీర్ఘమైన శిక్షణ తీసుకోవడం అవసరం అని, కొత్త పన్ను చట్టాలపై కూడా అవగాహనా పెంచువలసిన అవసరముందన్నారు. ఆదాయవు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ లలో కేసులు వాదించడానికి కొద్దిమంది సీనియర్ న్యాయవాదులు ఉన్నారని, జూనియర్ న్యాయవాదుల కొరత ఉందని, క్వాలిఫైడ్ చార్టెడ్ అకౌంటెంట్ లు, జూనియర్ టాక్స్ అడ్వకేట్ లు తమ వృ్ఎత్తిపరమైన ప్రాక్టీస్ లో కీలకమైన నైపుణ్యాలను అభివృ్ఎద్ధి చేసుకొని ఆదాయవు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ ప్రాక్టీస్ ప్రారంభించాలని కోరారు. ఈ పోటీలలో 10 టీం లు పాల్గొనగా సిజెపి కన్సల్టెంట్స్ స్వర్ణ పతకం, శ్రీరామ మూర్తి కో రజత పతకం, దహిమ కో కాస్య పతకం గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ 4 వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు 2025 నిర్వహణ చైర్మన్ అమృ్ఎత్ కుమార్ కోట, అసోసియేషన్ అధ్యక్షులు హితేష్ జైన్, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ వేముల, సలహాదారు రామ్ దేవ్ బూత్డా, కోశాధికారి ఆశిష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేతుల్లో కీలు బొమ్మలుగా మారి, జాతికి ద్రోహం చేసిన సంఘాలను నమ్మొద్దు

## మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : మాలలను మోసం చేస్తున్న సంఘాలను నమ్మొదని, మాల సంఘాల పెరుతో చలామణి అవుతూప్రభుత్వం చేతిలో జాతిని తాకట్టు పెడుతున్న మాల సంఘాలను ఎట్టి పరిస్థితి ల్లో నూ జాతి నమ్మొద్దని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృ్ఎష్ణ మాల సమాజానికి పిలువు నిచ్చారు. ఎస్సి వర్గీకరణకు తాము అనుకూలంగా ఉన్నామని చెప్పిన మాల సంఘాల నేతలు, తిరిగి మాలమహానాడు పేరుతో మీటింగ్ లు పెడుతున్న వాళ్ళను జాతి ప్రశ్నించాలని, పబ్బతి శ్రీకృ్ఎష్ణ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా అసెంబ్లీలో, తరువాత తనకు అనుకూలమైన ఒక కమిషన్ వేసి మరీ కచ్చితంగా ఎస్సి వర్గీకరణ చేస్తాను అని ప్రకటించాక, రేవంత్ రెడ్డి ని మాల నాయకుల ఎందుకు కలుస్తూన్నారని, సి ఎం తో వారి ఫొటోల ద్వారా మాల జాతికి ఏమైనా మేలు జరగప్పుడు సి ఎం ను కలవడం లో ఆంతర్యం ఏమిటని పబ్బతి ప్రశ్నించారు. పదవులకోసం జాతిని తాకట్టు పెట్టె సంఘాలని నాయకులను నమ్మవద్దని తెలుగు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వర్గీకరణ ను వ్యతిరేకించి, రాష్ట్ర బంద్ కు పిలువు ఇచ్చి, నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎక పక్షంగా, కుట్ర పూరితంగా చేసిన ఎస్సి వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న మాల మహానాడు సంఘాలే నిజమైన పోరాట సంఘాలని ప్రజలు గుర్తించాలని పబ్బతి కోరారు.

# వర్మ స్టీల్ వారి అరైవల్ హోటల్స్‌ను ప్రారంభించిన రాణా దగ్గుబాటి

## భవిష్యత్తు కోసం విజన్‌తో లగ్జరీ, హాస్పిటాలిటీని పునర్నిర్వచించడం ప్రత్యేకం



హైదరాబాద్, మేజర్ న్యూస్; లగ్జరీ మరియు సౌకర్యాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన కొత్త ప్రీమియం హాస్పిటాలిటీ వెంచర్ అయిన అరైవల్ హోటల్స్ యొక్క గ్రాండ్ లాంచ్ ను వర్మ స్టీల్ సగర్వంగా ప్రకటించింది. దుర్గం చెరువు ఎదురుగా, ఇనార్బిట్ మాల్ రోడ్ లో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి మరియు ఎ. వి. పి. వర్మ, వర్మ స్టీల్స్ చైర్మన్ ఎండి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా సినీ దర్శకుడు కొరటాల శివ, సినీ నిర్మాత సునీల్ నారంగ్, సినీ ఆర్టిస్టులు శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, కృ్ఎష్ణుడు, రజిత, భావనా హాజరయ్యారు.

ఆతిథ్యం లో కొత్త శకం

అరైవల్ హోటల్స్ వ్యాపార ప్రయాణీకులకు మరియు విరామ అతిథులకు ఒకేవిధంగా అందం, ఆవిష్కరణ, వ్యక్తిగతీకరించిన సేవ యొక్క సాటిలేని సమ్మేళనాన్ని వాగ్దానం చేస్తుంది. స్థిరత్వం మరియు ఆధునిక రూపకల్పనకు ప్రాధాన్యతనిస్తూ, హోటల్ లగ్జరీ హాస్పిటాలిటీ లో కొత్త బెంచ్మార్క్ లను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది.

అరైవల్ హోటల్స్ కేవలం ఒక హోటల్ కాదు ఇది ఒక అనుభవం. ఆతిథ్యం లో ఇంత ముందుచూపు తో కూడిన విధానాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉంది. ఈ లాంచ్ లో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. ఇది హాస్పిటాలిటీ రంగానికి గేమ్–ఛేంజర్. వినూత్న ఫీచర్లు సేవలు అడ్వాన్స్ స్మార్ట్ టెక్నాలజీ తో అత్యాధునిక గదులు సూట్ రూమ్స్ మా ప్రత్యేకత ఇది మాకు ఎంతో గౌరవం.ప్రపంచ స్థాయి చెఫ్ లను కలిగి ఉన్న ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ సౌకర్యం ప్రత్యేక ఆతిథ్యం.మాదాపూర్, దుర్గం చెరువు ఎదురుగా, ఇనార్బిట్ మాల్ రోడ్ లో మొదటి అరైవల్ హోటల్స్ ప్రాపర్టీ ప్రారంభించబడింది. రాబోయే సంవత్సరాల్లో భారతదేశం అంతటా, అంతర్జాతీయ మార్కెట్ లలో విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి.తయారీలో అత్యుత్తమంగా పేరుగాంచిన వర్మ స్టీల్, ఇప్పుడు ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది, నాణ్యత మరియు ఆవిష్కరణలకు తన నిబద్ధతను కొత్త పరిశ్రమకు తీసుకువస్తోంది. అరైవల్ హోటల్స్ ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రదేశాలు, క్యూరేటెడ్ వెల్నెస్ సౌకర్యాలు మరియు అధునాతనత మరియు సౌకర్యాల సామరస్య సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది. ప్రాంతీయ రుచులను అందించే ప్రామాణికమైన రెస్టారెంట్, వివాహాలు, ప్రీమియం వ్యాపారం కాన్ఫరెన్స్ సౌకర్యాలు, వార్షికోత్సవాలు, కార్పొరేట్ ఈవెంట్ లు మరియు సామాజిక సమావేశాలకు 200+ అతిథుల సామర్థ్యంతో ఒక సొగసైన వేదికను అందిస్తుంది. మరియు నేటి వివేకం గల ప్రయాణీకుల అభివృ్ఎద్ధి చెందుతున్న అవసరాలను ప్రతిబింబించే అనుభవాలు హైదరాబాద్ యొక్క డైనమిక్ సంస్కృ్ఎతి మరియు అభివృ్ఎద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రం యొక్క సారాంశాన్ని అనుభవించండి, అయితే అరైవల్ హోటల్స్ యొక్క శుద్ధి చేసిన సొబగులు కేవలం లగ్జరీకి సంబంధించినవి కావు. ఇది చక్కదనం మరియు సౌలభ్యం యొక్క క్షణాలను నిర్వహించడం. నిష్కళంకమైన సేవతో అతిథుల బసను అందించడమే మా లక్ష్యం అని ఎ. వి. పి. వర్మ, చైర్మన్ ఎండి, పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుడు, డా. కంటె సాయన్నను టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిపించాలి : స్వచ్ఛంద సంస్థలు, ఉద్యమ కారులు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమ కారుడు డా.కంటె సాయన్నను జరుగనున్న టీచర్స్ ఎమ్మెల్సీ, స్వతంత్ర అభ్యర్థి గా గెలిపించుకోవాలిసిన భాద్యత ఉపాధ్యాయరంగానికి ఎంతయినా ఉందని పలు స్వచ్ఛంద సంస్థలు, తెలంగాణ ఉద్యమ కారులు కోరారు. జరుగనున్న నల్గొండ, వరంగల్, ఖమ్మం, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొటే చేస్తున్న డా. సాయన్న, మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్, రెండవ సారి సి ఎం అయ్యే సమయంలో జరిగిన అసెబ్లీ ఎన్నికల్లో గాజ్వెల్ నుండి స్వతంత్ర అభ్యర్దిగా సాయన్న పోటీచేసి 3వ స్థానంలో నిలిచారాని వారు గుర్తు చేసారు. 5మార్లు, పార్లమెంట్ కు, 7మార్లు అసెంబ్లీ కి, 6సార్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా భరిలో నిలిచారని తెలిపారు. తెలంగాణ ఉద్యమం లో అలుపెరగని పోరాటాలు చేయడమే కాకుండా, తెలంగాణ చరిత్ర ను తెలిపే పాటలు రాసిన డా. సాయన్న తెలంగాణ తెగింపు పేరుతో ఒక సి డి ని రోపోందించి, కే సి ఆర్ చేతుల మీదుగా విడుదలచేయడం జరిగిందన్నారు. తన సంపాదన లో 40శాతం పేద పిల్లలల విద్యా,ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. కరోనా సమయం లో అడ్డా కూలీ లకు ఆర్థిక సహాయం అధించడం జరిగింది. మున్సిపల్ కార్మికులకు ఉచిత వ్యధ్యం అందించడనే కాకుండా వికలాంగులకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కు వైద్య సేవలు అందించారాని వారి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల ద్వారా వేల మంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించారన్నారు. ప్రజల కోసం తపించి వారి శ్రేయస్సు కోరే డా. సాయన్న ను ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయులు గెలిపించు కోవాలని సూచించారు.

# సేవాలాల్ జయంతి వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ లో ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించారు.విద్యార్థులు బంజారా నాట్యాలతో సందడి చేశారు.బంజారా విద్యార్థి ఐక్య వేదిక ఈ వేడుకను నిర్వహించింది.అజ్మీర్ బాలకోటి వేడుకను సమన్వయము చేశారు.శంకర్ నాయక్ వైష్ణవి మిత్ర స్టీనివాస్ నాయక్ భాస్కర్ నాయక్ నరేష్ కిరణ్ ప్రకాష్ రమేష్ రాజు సురేష్ పాల్గొన్నారు. ఎక్సైజ్ సీ ఐ ఏడుకొండలు టీచర్ రాపోలు భాస్కర్ నగర గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్ రెడ్డి కార్యదర్శి పి. పద్మజ గ్రేడ్ 1 లైబ్రేరియన్స్ చంద్రకళ సుబ్బ లక్ష్మి పాల్గొన్నారు.సేవాలాల్ జీవితాన్ని పాఠ్యాంశాల్లో పెట్టాలని ప్రభుత్వాలను విద్యార్థులు డిమాండ్ చేశారు.

# మానవ హక్కుల ఫోరమ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్ రావు నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం వైస్ ప్రెసిడెంట్ గా కె. శ్రీనివాస్ రావు నియమితులయ్యారు. హ్యూమన్ రైట్స్ ఫోరం జాతీయ పరిపాలనా అధ్యక్షులు గంటా స్వామి శనివారం ఉదయం కందుల శ్రీనివాస రావును సైతం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమిస్తూ ఇరువురికి ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ .. ముఖ్యంగా చిన్నారుల హక్కులు, మహిళలు హక్కులు, భద్రతా కోసం మనవ హక్కుల సంఘం ద్వారా సేవలందిస్తానని తెలిపారు. సమాజంలో ఎక్కడ మానవ హక్కులకు భంగం వాటిల్లినా, సమస్యలు కలిగించిన వారి పై న్యాయ సంస్థలు ద్వారా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కావ్యకు అవార్డు హైబీజ్ బిజినెస్ అవార్డు అందుకున్న డాక్టర్ అఖిల్ హెల్త్ సైన్స్‌అవార్డును బహూకరించిన మంత్రి శ్రీధర్ బాబు

## – అఖిల్ హెల్త్ సైన్స్ సేవలు అభినందనీయం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మంత్రి కొనియాడారు.హెల్త్ వెల్నెస్ రంగం లో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ అఖిల్ హెల్త్ సైన్స్ ని ప్రతిష్టాత్మకమైన బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో హైబీస్ సత్కరించింది. నోవాటెల్ హోటల్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డు సెకండ్ ఎడిషన్ లో భాగంగా ఈ అవార్డును అందించారు.అఖిల్ హెల్త్ సైన్సెస్ సీఈవో డాక్టర్ కావ్యా కొమ్ము అందుకున్నారు.

# గీతంలో అధునాతన పరిశోధన

## ఆవిష్కరణలను పెంపొందించేందుకు పరిశ్రమలతో అవగాహన

## నాలుగు దేశ, విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్స్, కెమికల్ సైన్సెస్ రంగాలలో అధునాతన పరిశోధన,ఆవిష్కరణలను పెంపొందించే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం యత్నిస్తోంది. ఇందులో భాగంగా నాలుగు దేశ, విదేశీ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇండియా–చైనాలో ఉన్న శరణ్ కెమికల్ టెక్నాలజీ, ఇన్నాచురా సైంటిఫిక్, విజయ్ రేఖ లైఫ్ సైన్సెస్, రికీ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో ఈమేరకు అవగాహన కుదుర్చుకుని, ఒప్పందాలపై విడివిడిగా సంతకాలు చేసింది. ఔషధ ఆవిష్కరణ,నూతన సూత్రీకరణ (ఫార్ములేషన్)అభివృాఎద్ధి,రసాయన ఆవిష్కరణలపై ప్రత్యేక దృాఎష్టి సారించి, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో మార్గదర్శక పరిశోధనలకు కొత్త అంశాలను సృాఎష్టించడం ఈ సహకారం లక్ష్యం. ఈ భాగస్వామ్యం కింద, గీతంలోని మౌలిక సదుపాయాలు, గ్రంథాలయం వంటి సౌకర్యాలను పరిశ్రమ నిపుణులు వినియోగించుకోవచ్చు. అలాగే జ్ఞాన మార్పిడిని మెరుగుపరచడానికి వర్క్ షాపులు, సెమినార్లు, ఆతిథ్య ఉపన్యాసాలను పరిశ్రమ వర్గాల చేయూతతో ఏర్పాటు చేస్తారు. దీనికి అదనంగా, పరిశ్రమ భాగస్వాముల పరిశోధన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి పరీక్ష, విశ్లేషణ, సాంకేతిక సంప్రదింపుల వంటి సేవలను గీతం అందిస్తుంది. ఔషధ ఆవిష్కరణ, అభివృాఎద్ధి ప్రాజెక్టులతో పాటు విభిన్న ఔషధ లక్షణాలతో కూడిన నూతన సూత్రీకరణల పరిశోధన, అభివృాఎద్ధిపై కలిసి పనిచేయడానికి విద్యా, పరిశ్రమ వర్గాలు రెండూ అంగీకరించాయి. ఉభయులూ సంయుక్తంగా పరిశోధన ప్రతిపాదనలను సమర్పించి, ఆయా సంస్థల నుంచి అదనపు నిధులను పొందేందుకు, పరిశోధన చొరవలను మరింత బలోపేతం చేయడానికి ఈ ఎంవోయూ ఉపకరించనుంది. నైపుణ్యం, సాంకేతిక వనరుల మార్పిడి, ఆచరణా త్మక శిక్షణ ద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఈ ఒప్పందం తోడ్పడడమే గాక, ఔషధ శాస్త్రాలలో అద్భుతమైన పురోగతిని పెంపొందించడానికి సాయపడనుంది. ఈ అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్, ఇతర అధ్యాపకులు హాజరు కాగా, పరిశ్రమ ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ తళ్లూరి, డాక్టర్ సంజయ్ మెహతా, డాక్టర్ శరణబసప్ప, డాక్టర్ నందన్ కుమార్ తదితరులు ప్రాతినిధ్యం వహించారు. కాగా,ఈ కార్యక్రమాన్ని గీతం ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ సమన్వయం చేశారు.ఈ వ్యూహాత్మక అవగాహనా ఒప్పందాలు, విద్యా–పరిశ్రమలను అనుసంధానించడానికి, శాస్త్రీయ నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందించే వాతావరణం, వ్యవస్థను సృాఎష్టించడానికి గీతం నిబద్ధతకు నిదర్శనం. మౌలిక సదుపాయాల మద్దతు, పరిశోధన సౌకర్యాలు, సహకార శిక్షణ అవకాశాలను సులభతరం చేయడం ద్వారా గీతం, దాని పరిశ్రమ భాగస్వాములు ఔషధాలు, రసాయన శాస్త్రాలలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించే ప్రభావవంతమైన పరిశోధనలను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

# నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్–1 లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న 3000 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్ కు.. 900 ఎంఎం డయా వాల్వులు (బీఎఫ్ అండ్ ఎన్ఆర్వీ) అమర్చనున్నారు. ఈ పనులు 17. ఫిబ్రవరి, సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా 18 ఫిబ్రవరి , మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయి. కాబట్టి ★ఈ 24 గంటలు★ కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ★అంతరాయం కలిగే ప్రాంతాలు★ 1. ఓ అండ్ ఎం డివిజన్–6 : ఎస్.ఆర్.నగర్, సనత్ నగర్, బోరబండ, ఎస్పీఆర్ హిల్స్, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, వెంగళ్ రావు నగర్, ఎల్లారెడ్డిగూడ, సోమాజిగూడ, ఫతేనగర్. 2. ఓ అండ్ ఎం డివిజన్–9 : కూకట్ పల్లి, భాగ్యనగర్, వివేకానంద నగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్ నగర్, మోతీ నగర్, గాయత్రినగర్, బాబా నగర్, కేపీహెచ్ బీ, బాలాజీ నగర్, హస్మత్ పేట్. 3. ఓ అండ్ ఎం డివిజన్–12 : చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్ నగర్, గాజుల రామారం, సూరారం, ఆదర్శ్ నగర్, భగత్ సింగ్ నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ.4. ఓ అండ్ ఎం డివిజన్–13 : అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్, వెంకటాపురం, మచ్చబొల్లారం. డిఫెన్స్ కాలనీ, వాజ్ పేయ్ నగర్, యాప్రాల్, చాణిక్యపురి, గౌతమ్ నగర్, సాయినాథపురం. 5. ఓ అండ్ ఎం డివిజన్–14 : చెర్లపల్లి, సాయిబాబా నగర్, రాధికా.6. ఓ అండ్ ఎం డివిజన్–15 : కొండాపూర్, డోయెన్స్, మాదాపూర్ (కొన్ని ప్రాంతాలు).7. ఓ అండ్ ఎం డివిజన్–17 : హఫీజ్ పేట్, మియాపూర్.8. ఓ అండ్ ఎం డివిజన్–21 : కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం.9. ఓ అండ్ ఎం డివిజన్–22 : నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్, గండి మైసమ్మ, తెల్లాపూర్, బొల్లారం.10. ట్రాన్స్ మిషన్ డివిజన్–4 : ఎంఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్ రాక్, హకీంపేట్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, బీబీనగర్ ఎయిమ్స్.11. ఆర్ డబ్ల్యూఎస్ ఆఫ్ టేక్స్ ప్రాంతాలు : ప్రజ్ఞాపూర్ (గజ్వేల్), ఆలేర్ (భువనగిరి), ఘన్ పూర్ (మేడ్చల్/ శామీర్ పేట్). కావున అంతరాయం ఏర్పడే ప్రాంతాల ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని కోరడమైనది.

# ఉప్పుగూడలోని ఆశోక్‌నగర్‌లో వర్కల శాంతమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ మాతృమూర్తి అయిన వర్కల శాంతమ్మ ప్రథమ వర్ధంతి వేడుకలు శుక్రవారం రాత్రి ఉప్పుగూడ జెండా ఆశోక్‌నగర్ లోని సత్యనారాయణ నివాసంవద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కల సత్యనారాయణ, ఆయన సతీమణి వర్కల అనితతోపాటు కుటుంబ సభ్యులు,బంధు మిత్రులుకల్సి వర్కల శాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అన ంతరం అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఈఎస్సీఐలో విజయవంతంగా ముగిసిన టెక్నాలజీ రిస్క్ మేనేజ్‌మెంట్ జాతీయ శిక్షణ కార్యక్రమం





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా () లో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు , సాంకేతిక నిపుణుల కోసం టెక్నాలజీ రిస్క్ మేనేజ్మెంట్పై రెండు వారాల జాతీయ శిక్షణ కార్యక్రమం (03–14 ఫిబ్రవరి 2025) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన శాస్త్ర సాంకేతిక విభాగం (డి ఎస్ టి) ప్రాయోజించింది. విదాయ కార్యక్రమానికి ఈ ఎస్ సి ఐ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు హాజరై సంక్షిప్త ప్రసంగం చేశారు. ఈఎస్సి ఐ ఎస్టిపి సెల్ హెడ్ నోడల్ ఆఫీసర్ – డి.ఎస్.టి ప్రోగ్రామ్స్ ఇంజినీర్ సాయి కిషోర్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ 12 మంది నిపుణులు, 3 సాంకేతిక రంగ పర్యటనలు, 2 సామాజిక పర్యటనలు ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించామని తెలిపారు. ఇంజినీర్ బి. మోహన్ విజయోత్సవ కార్య క్రమంలో కృాఎతజ్ఞతాభివందన ప్రసంగం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిభాగులు శిక్షణా తరగతులు, నిపుణుల ఇన్పుట్స్, ఫీల్డ్ విజిట్స్ , వసతి, భోజన ఏర్పాట్లను ఎంతో మెరుగ్గా ఉన్నాయని ప్రశంసించారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా భవిష్యత్తులో కూడా శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణుల అభివృాఎద్ధికి తోడ్పడే అగ్రశ్రేణి శిక్షణా కార్యక్రమాలను అందించేందుకు కట్టుబడి ఉంది.

# నిలోఫర్ ఓ.పి. వార్డును సందర్శించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎన్.రవికుమార్ ఆసుపత్రిలోని ఓ.పి. వార్డును సందర్శించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు,సిబ్బంది,చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగితెలుసుకున్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీసంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం లంగర్‌హౌజ్‌లోని బాపూనగర్ శ్రీసంత్ సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించి అక్కడినుంచి ప్రత్యేక ర్యాలీ ప్రారంభం అయిన, పురవీధులగుండా ఈ ర్యాలీ శ్రీసీతారాముల ఆలయంనుంచి ఇంద్రారెడ్డి ఫ్లై ఓవర్,అలంకార్ థియేటర్,గాంధీ విగ్రహంవరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి,హైదరాబాద్ జిల్లా బి.ఎం.ఎస్. అధ్యక్షులు టి. కృష్ణ,సేవాలాల్ సమితి నిర్వాహకులు రాజు, లింగారెడ్డి,బాలు రాథోడ్,లోకేష్, సి. రాథోడ్,దశరథ్ రాథోడ్,రుక్యా నాయక్,వెంకటేష్ రాథోడ్,గోవింద్ చవాన్, గోవింద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ డే పురస్కరించుకొని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్‌లో.. అత్యాధునిక పీడియాట్రిక్ వార్డు, ఐసియును ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ

## క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కోసం.. క్యాన్సర్ సహాయ నిధి ఏర్పాటు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజును పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్,రీసెర్చి ఇన్స్టిట్యూట్ లో సరి కొత్త పీడియాట్రిక్ ఐసియు, వార్డును ప్రారంభించారు. శనివారం హైదరాబాద్ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హాస్పిటల్ ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వార్డు, పిఐసియూ ను రోగుల కోసం అందుబాటు లోకి తెచ్చారు. అలాగే క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేక సహాయ నిధిని ప్రారంభించారు. ఈ నిధి ద్వారా పేద చిన్నారుల చికిత్స కోసం ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ, మాట్లాడుతూ, నేటి చిన్నారులకు విద్య, వైద్యం అందించడం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారులకు క్యాన్సర్ వస్తే కుటుంబం మొత్తం తల్లడిల్లిపోతుందని, అలాంటి వారికి అవసరమైన అత్యాధునిక చికిత్స అందించడంలో హాస్పిటల్ ఎల్లవేళలా ముందంజ లో ఉందని వివరించారు. 12 పడకలతో ప్రారంభమైన పీడియాట్రిక్ వార్డులు ,120 పడకల వరకూ పెంచడం జరిగిందని అన్నారు. సాధారణ కీమోథెరపీ నుండి అత్యాధునిక బియంటి సదుపాయం హాస్పిటల్ లో అందుబాటులోనికి తీసుకొని వచ్చామని, సుమారు 200 వందలకు పైగా బియంటి చికిత్సలు క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కు అందించామని వివరిస్తూ, ఇది దేశంలోనే అత్యధికమన్నారు. రోజుకు రోజు పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టి లో ఉంచుకొని హాస్పిటల్ ను విస్తరిస్తున్నామని ,త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాజధానిలో హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ట్లు వెల్లడించారు. అంత కు ముందు కార్యక్రమంలో పీడియాట్రిక్ ఆంకాలజిస్టు డా.వీరేంద్ర పాటిల్, మాట్లాడుతూ, ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజు ప్రత్యేకతను వివరించారు. ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ 2025 థీమ్ ఇన్స్ప్రింగ్ యాక్షన్ ను ప్రస్థావిస్తూ క్యాన్సర్ పై పోరాడుతున్న చిన్నారులు ఎదుర్కొంటున్న ఛాలెంజ్ లను ఎదుర్కొని వాటికి అవసరమైన పరిష్కారాలను అందరూ కలసి చూపించాల్సిన అవసరాన్ని ప్రస్థావించారు. హాస్పిటల్ లో క్యాన్సర్ భాదిత చిన్నారుల కోసం ఎన్నో ప్రత్యేకతలు కూడిన సదుపాయాలను ఏర్పాటు చేశామని సాధారణ కీమో థెరపీల నుండి అత్యాధునిక బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స వరకూ అందించే ప్రత్యేక వైద్య నిపుణుల బృందం నిరంతరాయం సేవలు అందించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఇవుడు అందుబాటులోకి వచ్చిన కొత్త సదుపాయాలతో మరింత ఎక్కువ మంది చిన్నారులకు సేవలు అందించడానికి వీలవుతుందని వివరించారు. కార్యక్రమంలో చివరగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారులకు నందమూరి బాలకృష్ణ స్వయంగా బహుమతులు అందజేశారు. చిన్నారులతో ముచ్చటిస్తూ ఫోటోలు దిగారు. చిన్నారులతో పాటూ వారి తల్లితండ్రుల తో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమాలలో ట్రస్టు బోర్డు సభ్యులు జెయస్ ఆర్ ప్రసాద్, సిఈఓ డా.కె కృష్ణయ్య,మెడికల్ డైరెక్టర్ డా టియస్ రావు, మెడికల్ సుపర్డెంట్ డా. ఫణి కోటేశ్వర రావు,మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా. సెంథిల్ రాజప్ప, పీడియాట్రిక్ ఆంకాలజిస్టు, డా. వీరేంద్ర పాటిల్,తో పాటు ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, క్యాన్సర్ చికిత్స పొందుతున్న చిన్నారులు,వారి తల్లితండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స్ ప్రదానోత్సవం,

- రియల్టీ రంగంలో **40**కి పైగా పురస్కారాలు అందజేత,
- హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఘనంగా జరిగిన కార్యక్రమం







హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స్ రెండో ఎడిషన్ అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్ దీనికి వేదికైంది. కార్యక్రమం లో భాగంగా...రియల్టీ సెక్టార్ లో విశేష సేవలు అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు పురస్కారాలను ఇచ్చారు. 40కి పైగా అవార్డులను అందజేశారు. 12 మందికి లెజెండ్ పురస్కారం దక్కింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు,నిర్మాత, పొలిటీషియన్, ప్రముఖ నటుడు వ్యాపారవేత్త మురళీమోహన్ తో పాటు అమీర్ అలీ ఖాన్ (ఎమ్మెల్సీ,న్యూస్ ఎడిటర్ -ది సియాసత్ డైలీ),సి. శేఖర్ రెడ్డి(నేషనల్ వైస్ ఛైర్మన్ - ఐజీబీసీ-సీఐఐ), వి. రాజశేఖర్ రెడ్డి (ప్రెసిడెంట్ - క్రెడాయ్ హైదరాబాద్),విజయ్ వర్ధన్ రావు (సీనియర్ ప్రెసిడెంట్ -మార్కెటింగ్,మహా సిమెంట్ ),వి. నరసింహా రెడ్డి (డైరెక్టర్ - వీరా ఆర్ఎంసీ), ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ, తెలుగు నౌ),డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు పాల్గొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి హై బిజ్ టీవీ అవార్డులను ఇవ్వడం హర్షించదగ్గ విషయమని మురళీ మోహన్ అన్నారు. ఎంతో ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన హై బిజ్ టీవీని అభినందించారు. ఇక, భారతదేశం గర్వించదగ్గ కన్ స్ట్రక్షన్ హైదరాబాద్ లో జరుగుతున్నాయని మురళీ మోహన్ తెలిపారు. నగరంలో ఒకప్పుడు నిర్మాణ పనుల కోసం మలేషియా, సింగపూర్, దుబాయ్ కి చెందిన సంస్థలు పని చేసేవని..కానీ ఇప్పుడు మనమే అత్యద్భుత నిర్మాణాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. మరో రెండేళ్లలో 100 ఫ్లోర్ల భవనాలు ఇక్కడ ఏర్పాటవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఇప్పుడు వెంచర్ కన్ స్ట్రక్షన్ లో, మౌలిక సదుపాయాల కల్పనలో చాలా మార్పులు వచ్చాయని, ఇది శుభపరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. రియల్టీ రంగంలో విశేష కృషి చేస్తున్న వారికి హై బిజ్ టీవీ అవార్డులను ఇవ్వడం ఇది రెండో సారి కావడం విశేషం..! గత ఏడాది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టింది. ఈ సారి సెకండ్ ఎడిషన్ ను అదే విధంగా నిర్వహించింది. హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 8008074747 నంబర్ లో సంప్రదించగలరు.

# భ్రమరాంబికానగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్ లో శనివారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్, బాక్స్ డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... పార్క్ లను శుభ్రంగా ఉంచుకోవాలని, పక్క నున్న అపార్ట్మెంట్స్ నుండి చెత్త రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించా రు. ఎప్పటికప్పుడు గ్రీన్ వేస్ట్ తొలిగించాలని అధికారులను కోరారు. హార్టికల్చర్ డిపార్ట్మెం ట్ వారు ఆయుర్వేద మొక్కలను పార్క్ కేంద్రంగా పంపిణి చేయాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ వెంకటేష్, రాజు, నర్సింహా, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సిద్ధి వినాయక శ్రీ దుర్గామల్లీశ్వర ఆలయ 23వ వార్షికోత్సవం





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక శ్రీ దుర్గామల్లీశ్వర ఆలయం 23వ వార్షికోత్సవ వేడుకలు పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాగణపతి పూజా, పుణ్యాహవాచనం రక్షాబంధనం, నవ కలుషా స్నపనోత్సవాలతో అమ్మవారికి మహా ఘటాభిషేకం జరిగింది. అనంతరం శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోపర్వత్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ నుండి 10 కి.మీ ట్రాఫిక్ అవగాహన ర్యాలీ – ఏసిపి కె వెంకటరెడ్డి




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్, కొంపల్లి, హైదరాబాద్ పోలీసుల భాగస్వామ్యంతో పౌరులలో రోడ్డు భద్రత మరియు బాధ్యతాయుతమైన ప్రయాణ పద్ధతులను ప్రోత్సహించడానికి ట్రాఫిక్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించింది. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం మరియు పాదచారుల భద్రతపై ప్రభావవంతమైన సందేశాల ద్వారా అవగాహన కల్పించడం ఈ ర్యాలీ లక్ష్యం. ఈ చొరవ సంపూర్ణ విద్య యొక్క దాని దృష్టితో సమలేఖనం చేయబడిన బాధ్యత మరియు క్రమశిక్షణ యొక్క సంస్కృతిని పెంపొందించడానికి పాఠశాలల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమానికి మార్గనిర్దేశం చేయడంలో మరియు మద్దతు ఇవ్వడంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఈ సహకారం గురించి ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి అను సింగ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి అమూల్యమైన సహకారం అందించిన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారి ప్రమేయం మా విద్యార్థులు మరియు సమాజంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించడానికి మేము చేస్తున్న ప్రయత్నాల ప్రభావాన్ని పెంచుతుంది. ట్రాఫిక్ అధికారుల ఇంటరాక్టివ్ సెషన్తో ఈవెంట్ ముగుస్తుంది, అందరికీ సురక్షితమైన రహదారులను నిర్ధారించడానికి ఆచరణాత్మక చిట్కాలను పంచుకుంటుంది. ఈ చొరవ సమాజ సంక్షేమం పట్ల ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.

# మార్చి నెలలోపు శత్రు (ఎనిమీ) ఆస్తుల లెక్కను పూర్తిగా తేల్చండి

## -కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ) సంరక్షణలో ఉన్న శత్రు (ఏనిమీ ప్రాపర్టీ)కు సంబంధించి మార్చి నెలఖరులోపు రికార్డుల పరిశీలన,గ్రౌండ్ సర్వేను పూర్తిచేసి లేక్కను తేల్చాలని కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో రాష్ట్రంలోని హైదరాబాద్,రంగారెడ్డి,కొత్తగూడెం,వికారాబాద్ జిల్లాల్లోని ఏనిమీ ప్రాపర్టీపై కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బండి సంజయ్‌కుమార్ కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏనిమీ ప్రాపర్టీపై సమీక్షా నిర్వహించడం ఇది రెండోసారి.గత ఏడాది నవంబరులో నిర్వహించిన సమీక్షా పురోగతి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో సెపీ ముంబై విభాగ అధికారులతోపాటు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్,హోం శాఖ సహాయ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అంద్ర వంశీ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రారంభంలో రంగారెడ్డి జిల్లాలోనిన ఏనిమీ ప్రాపర్టీపై వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్రదానంగా కొత్వాల్‌గూడ,మియాపూర్ పరిధిలో ఉన్న వందలాది ఏకరాల ఏనిమీ ప్రాపర్టీస్ పై పురోగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సర్వే నెంబర్ల వారిగా పురోగతిని వివరించారు. కొన్ని స్థలాలు అన్యాక్రాంతమయ్యావని,మరికొన్ని రైతులు ఆక్రమించుకన్నారని ఆయన పేర్కొన్నారు. ఏళ్ళ తరబడి పొజిషన్‌లో ఉన్న రైతులకు అన్యాయం జరుగకుండా, అదే సమయంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మార్చి నెలాఖరులోగా సర్వే,రికార్డుల పరిశీలనను పూర్తిచేసి నివేదికను అందించాలని ఆయన కోరారు.

హైదరాబాద్-కొత్తగూడెం జిల్లాల్లోని ఏనిమీ ప్రాపర్టీస్‌పై జాయింట్ ఇన్‌స్పెక్షన్‌చేసి నివేదించడండి.

హైదరాబాద్ లోని బాకారంలోని 25వేల 503 గజాల వివాదస్పద స్థలంలో ఏనిమీ ప్రాపర్టీస్ వాటా5578 గజాలు ఉందని,ఈ స్థలంలో 2 కుటుంబాలు పొజిషన్‌లో ఉంటూ నివాసాలు,వ్యాపార సముదాయాలు నిర్మించుకున్నారని ఆయన తెలిపారు. బహదూర్‌పురాలోని రికాబ్‌గంజ్‌లో 710-724,778-784 నెంబర్లలో 3300 గజాల ఏనిమీ ప్రాపర్టీ వివాదంలో ఉందని అధికారులు తెలిపారు. డి.ఎస్. డియోదీ గాలిబ్ పేరిట స్థలం ఉందని, ఈస్థలం సర్వే నెంబర్,లోకేషన్‌కూడా ట్రేస్ కావడం లేదన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద సెపీ అధికారులతోపాటు రాష్ట్ర రెవెన్యూ అధికారులుకల్సి జాయింట్ ఇన్స్‌పెక్షన్‌చేసి నివేదికను ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అనంతరం కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలోగల 126/111,126/112 సర్వే నెంబర్‌లోని 40 ఏకరాల వ్యవసాయ ఏనిమీ ప్రాపర్టీస్‌ని కొందరు రైతులు ఆక్రమించుకుఉన్నారని వివరించారు. దీనిపై కేంద్ర విభాగమైన కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ) అధికారులతోకల్సి జిల్లా రెవెన్యూ అధికారులు ఏంక్వయిరీచేసి సమస్యను పరిష్కరించాలన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆదేశించారు. సెక్షన్ 8 ఏ ప్రకారం ఏనిమీ ప్రాపరీ అని తెలియజేకండా కొన్న వాళ్ళు,వలస యాజమానుల కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్న స్థలాలతోపాటు సెపీ, రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ళ క్రితం లీజుకు ఇచ్చిన భూములకు సంబంధించి, రెగ్యూలరైజేషన్‌కోసం దరఖాస్తు చేసుకోవచ్చని,సెపీ అధికారులు తెలిపారు. తక్షణమే సెక్షన్ 8-ఏ ప్రకారం సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆయన చెప్పారు.

త్వరలోనే హైదరాబాద్‌లో సెపీ అనుబంధ కార్యాలయం ఏర్పాటు -కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ ,ఏ.పి, తమిళనాడు,కర్ణాటక,కేరళలో సెపీ అనుబంధ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం ముంబై ఆఫీస్‌నుంచి ఆయా రాష్ట్రాల ఏనిమీ ఆస్తులపై పర్యవేక్షిస్తున్నారని, ఇకపై ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలోనే అనుబంధ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్రం తగిన నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగా హైదరాబాద్‌లో సెపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుందన్నారు.

ఏనిమీ ప్రాపర్టీస్ అంటే ఏమింటే......

1962లో చైనీస్ దండయాత్ర,1965నుంచి 1971వరకు నిర్వహించిన ఇండో-పాక్ యుద్ధం అనంతరం భారత్‌నుంచి వెళ్ళిపోయి పాకిస్తాన్,చైనా దేశాల్లోకివెళ్ళి స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్న వ్యక్తులకు సంబంధించి భారత్‌లో ఉన్న ఆస్తులను శత్రు (ఏనిమీ ప్రాపర్టీ) ఆస్తులుగా ప్రభుత్వం గుర్తించిందని,వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ)కు అప్పగించింది. తెలంగాణ,ఏ.పి.తోపాటు దేశ వ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో,రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో సుమారు 13వేల వరకు శత్రు ఆస్తులున్నట్లు కేంద్రంవద్ద తగిన రికార్డులు ఉన్నట్లు తెలిసింది. మార్కెట్‌లో వీటి విలువ వేల కోట్లవరకు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఏనిమీ ప్రాపర్టీ చట్టంలోని సెక్షన్ 8 ( ఏ) ప్రకార ఈ ఆస్తులను విక్రయించే అధికారం కేవలం కేంద్రానికి ఉంటుంది. అయితే నాటినుంచి నేటివరకు ఈ ఆస్తులు చాలామేరకు అన్యాక్రాంత మయ్యావని, మరికొన్ని ఆస్తులకు సంబంధించి,న్యాయ,వివాదాలు నడుస్తున్నాయని,ఆ ఆస్తుల వివాదాల పరిష్కారంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి, ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,తహసిల్దార్లు, వికారాబాద్,రంగారెడ్డిల జిల్లా రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన సమినా బేగం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహనిధికి దరఖాస్తు చేరుకున్నారు. మంజూరైన నగదు రూ.2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆయన చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ఎండి . ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీమన్నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సేవాలాల్ జయంతి



హయత్ నగర్, మేజర్ న్యూస్,: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ మేగవత్ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు సేవలాల్ మహారాజ్ భోగ్ బండారో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా వాసులు కాలనీవాసులు రామావత్ నజీ మంగయ్య నాయక్, బంజారా కాలనీ ప్రెసిడెంట్ .దేవి జాన్జియా నాయక్, సీనియర్ నాయకులు జాటోత్ పంతు నాయక్, సీనియర్ నాయకులు మూడవత్ ఘశిరం నాయక్, సీనియర్ నాయకులు కారంటోత్ పాండు నాయక్, వడ్త్యయ్య బలరాం నాయక్, కారంటోత్ అంజ్జమ్మ భిక్కు నాయక్, బాణావత్ దేవరాం నాయక్, కొర్ర గోపాల్ నాయక్, రామావత్ గోపాల్ నాయక్, మేగవత్ మోహన్ నాయక్, కారంటోత్ బిచ్చు నాయక్, మూడవత్ శ్రీను నాయక్, రామావత్ భగవాన్ నాయక్, ధనవత్ చిన్య నాయక్, .సాయి నాయక్, . నిరంజన్ నాయక్, . సాయి నాయక్, . పన్య నయక్, మూడవత్ జబ్బార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు



బాలానగర్ మేజర్ న్యూస్ : శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్ లు శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనులను, వివిధ కేసుల పనితీరును పరిశీలించారు. 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన శశాంత్ ఎన్.ఏం (కర్ణాటక), అభిషేక్ షిర్రా (రాజస్థాన్), హస్సన్ రియాజ్ (మల్దీవ్స్) లు పోలీస్ స్టేషను సందర్శించిన వారిలో ఉన్నారు. వీరికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సహకరించారు. స్టేషన్ పరదిలో పలు అంశాలపై సీఐ నర్సింహా రాజును వారు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులను ఆయన ట్రైనీ ఐపీఎస్లకు వివరించారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తుతోపాటు విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలపై బాలానగర్ సిఐ నర్సింహా రాజు వారికి సవివరంగా వివరించారు. ఇందులో సిఐ నర్సింహా రాజు తోపాటు ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శుభకార్యాలన్ని పర్యావరణ పరిరక్షణ వేదికలు కావాలి

## ప్రపంచ పర్యావరణ సంస్థ పిలువు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలో జరిగిన వివిధ వివాహ వేడుకలకు ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర నేతృాఎత్యంలో సంస్థ బృాఎందం పాల్గొని గత పది సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వివాహ వేడుకలలో రిటైర్మెంట్ ఫంక్షన్ వేడుకలలో సంవత్సరికం పెద్ద కర్మలప్పుడు వారికి గుర్తుగా చరిత్రలో గుర్తుండిపోయే విధంగా ప్రకృాఎతిలో వారు మనందరికీ సజీవ సాక్షంగా మనతోనే మనలోనే కలిసి జీవిస్తున్నట్లుగా భావిస్తూ భావితరాలకు వారు స్ఫూర్తి ప్రదాతలుగా చాటి చెబుతూ మొక్కలు బహుకరిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా సమస్త మానవాళికి పిలువునివ్వడం జరుగుతుంది. ఇప్పటివరకు ఏ కార్యక్రమం జరిగినా ప్రతి కార్యక్రమంలో ఎవరు ఏమనుకున్నా అధైర్య పడకుండగా కృాఎంగిపోకుండగా ప్రపంచ పర్యావరణ సంస్థ సమస్త మానవాళి కోసం రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య భూతం మీద యుద్ధం ప్రకటిస్తూ మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని తగ్గిద్దాం. మొక్కలు కానుకలుగా యుద్ధం చరిత్రలో మొక్క రూపంలో జీవించే స్థానాన్ని కల్పితం అన్న నినాదాన్ని సంరక్షిస్తూ పని చేస్తుంది.ఈ కార్యక్రమానికి పూర్తిగా ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ప్రపంచ పర్యావరణ సమస్య కార్యవర్గ సభ్యులు టాక్స్ ఫైలింగ్ ఇండియా కంపెనీ సీఈఓ శ్రీనివాస్ చెల్లూరి కార్యక్రమానికి కావాల్సిన జూటు బ్యాగులు మొక్కలను ఎప్పటికప్పుడు అందిస్తూ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని మనమందరం ముందుకు తీసుకు వెళ్దాం అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారని ప్రజా గాయని కామ్రేడ్ విమలక్క ప్రపంచ పర్యావరణ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు, వీఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షురాలు సౌగారవేగం, నూతన వధూవరులకు ఈ సందర్భంగా పర్యావరణం గురించి తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వి ఫై న్యూస్ ఛానల్ చైర్మన్ వెంకట్ కడకంచి మేనకోడలు వివాహ వేడుకలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వధూవరులకు మొక్కను బహుకరించి వారికి పర్యావరణ పరిరక్షణ జూటు బ్యాగును బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆనందంతో పర్యావరణ బృాఎందానికి కృాఎతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ పర్యావరణ సంస్థ బృాఎందం విశ్వ గురువు భారతీయ పురాతన యుద్ధ కళల గురువు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ సీనియర్ జర్నలిస్ట్ బిఎస్సార్ (బి శ్రీనివాస్ గౌడ్) పర్యావరణ ఉద్యమకాడు డబ్ల్యు కార్యవర్గ సభ్యులు దయానందరావు.కళ రాజ్ మీడియా ఎంటర్టైన్మెంట్ ఎండి శ్రీనివాస్ గంగాధరని శంకర్, ఉపేందర్ యాదవ్, ప్రపంచ పర్యావరణ సంస్థ వాలంటీర్లు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
16 ఫిబ్రవరి 2025

## బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్ : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్; బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్ టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు జయంతి వేడుకలలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ లు పాల్గొని పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమపానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారని అన్నారు. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. సమాజం అభివృఎద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణ రాజవుత్, కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జియాగూడ ఇమాంపురాలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంతంలో సి.సి. కెమెరాలను ప్రారంభించిన డి.సి.పి. చంద్రమోహన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యలో ఇమాంపురా బల్దియా కమ్యూనిటీహాల్,,శ్రీ రేణుక ఏల్లమ్మ దేవాలయంవద్ద 16 సి.సి. కెమెరాలను శనివారం ఉదయం సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి.జి. చంద్రమోహన్ స్థానిక కార్పొరేటర్ దర్శన్,మధిర సత్యనారాయణతోకల్సి ప్రారంభించారు. అనంతరం డి.సి.పి. మాట్లాడుతూ ఇమాంపురాలో సి.సి.కెమెరాలను ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కెమెరాలవల్ల నేరగాళ్ళను త్వరగా పట్టుకోడానికి ఎంతో వీలుకలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా అమ్మవారి బొడ్రాయి ఫోటో మెమోంటోను డి.సి.పి.కి అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్,కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ కొరని సునీల్,జల మండలి యూనియన్ నాయకుడు లక్ష్మినారాయణ,సంఘం ప్రతినిధులు



వినయ్‌కుమార్,జస్వంత్‌కుమార్,మహేష్‌బాబు,సి. బాబు, ఆర్. బాలకిషన్,మహేందర్,సి . ఆనంద్, శ్రవణ్,లక్ష్మి నారాయణ, సత్యనారాయణ,నర్సింగ్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

### బండోనిగూడ తాండలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**★సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్, గిరిజన నేతలు, తాండవాసులు**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): నందిగామ మండలం బండోనిగూడ గ్రామపంచాయతి పరిధిలోని తాండలో గిరిజన , బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వే డుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ జెట్ట కుమార్, గిరిజన నేతలు, తాండవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్‌బండార్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండోనిగూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్, గిరిజన నేతలు, తాండవాసులు రవినాయక్, రామునాయక్, రమేష్‌నాయక్, తారియానాయక్, రాజునాయక్, రెడ్యానాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, సూర్యనాయక్, వివిధ పార్టీల నాయకులు బండ మల్లేష్, జాలగూడెం సములయ్య, ఆర్.కె. జె. కుమార్, కొత్తూర్ బుచ్చయ్య, బండ నర్సింహులు, బండ కుమార్, బండ శ్రీను, బాగొల్ల కుమార్, జాలగూడెం శ్రీను తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం : అధికారులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అభ్యుదయనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చొరవ చేపడుతామని సర్కిల్ విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ డి.శ్రీరామ్ మోహన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జి.సత్యనారాయణ, లైన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లు అన్నారు. శనివారం అభ్యుదయనగర్ కాలనీ, ఇంద్రారెడ్డి నగర్ కాలనీలలో విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానికంగా విద్యుత్ విభాగం అధికారులతో చర్చిస్తామన్నారు. ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తుతున్నాయో తెలుసుకొని వాటిపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలలో పలు ప్రాంతాల్లో తక్కువ ఎత్తు కేబుల్స్ తీగలు, ఇంటర్మీడియెట్ పోల్స్, త్రీ ఫేజ్ విద్యుత్ లైన్ పొడిగింపులు, రోడ్డు మధ్యలో స్తంభాలు మొదలైన విషయాలు వివరించారు. వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరేందర్ నాగుల, నరేందర్ బాబు, విజయ్ శామ్యూల్, ఆనంద్, రమణ, ధనరాజ్, అశోక్, జాకబ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు నగదు బహుమతుల ప్రదానం



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి నగదు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలతో మానసికొల్లాసం, శారీరక దృఢత్వం, కలుగుతాయన్నారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 20 వేలు ( శ్రీరామ్ యూత్), రెండవ బహుమతి రూ. 15 వేలు ( పాండవ సేన క్లబ్) , మూడవ బహుమతి రూ. 10 వేలు ( విశ్వకర్మ జట్టు ) , నాలుగవ బహుమతి రూ. 5 వేలు ( యువసేన యూత్) జట్లకు నగదుతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, దాతలు సుంకరి జయంత్ గౌడ్, మారగోని మాసయ్య గౌడ్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సికిందర్ రెడ్డి, గ్రామస్థులు కుమార్, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, గ్రామశాఖ అద్యక్షుడు భాషయ్య, కార్యదర్శి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు రాఘవ కురుమ, కంబాలపల్లి బుగ్గరాములు, చెరుకు నరసింహ క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని పునరుద్ధరించిన నరసింహ స్వామీ

**-మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్**

జిల్లేడు చౌదరి గూడ,ఫిబ్రవరి(మేజర్ న్యూస్): ధర్మం దారి తప్పు తుంటే ఆనాడు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దానిని పునరుద్ధరించాలని మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్ చెప్పారు. మండల పరిధిలోని ముష్టి పల్లి గ్రామంలో శనివారం జరిగిన స్వామి కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ కోసం మహా విష్ణువు ఎన్నో అవతారాలలో యుగ యుగాన జన్మించారని తెలిపారు.అందులో 10 దశవతారాలు ఉంటాయని అన్నారు. అందులో నాలుగవ అవతారం లక్ష్మీ నరసింహ స్వామీ అవతారమని అన్నారు.కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు సత్య ప్రమోద్, బాబురావు, వెంకట్ రెడ్డి,నర్సింలు శ్రీశైలం, శివరాజ్ యాదవ్, హన్యా నాయక్, చంద్రశేఖర్, అంకం శేఖర్, మల్లేష్, రమేష్, గోవిందు, జంగయ్య, దీమ గణేష్, సాగర్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాన్లీలో 4 మాక్స్ 3డి ప్రింటర్ ప్రారంభం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో ప్రతిష్టాత్మక క్యూరీ ప్రాజెక్ట్ లో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విధానంలో రోబోటిక్స్ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాబరేటరీ ప్రారంభించడం జరిగింది. విద్యార్థుల ప్రయోజనార్థం అత్యాధునికమైన 4 మాక్స్ 3డీ ప్రింటర్ ను ఉపయోగంలోనికి తెచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్యూరీ ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ .. మన రాష్ట్రంలోని అతి తక్కువ కళాశాల్లో ఇటువంటి అత్యాధునికమైన పరికరాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాయని అన్నారు. ఇందులో స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ముందంజలో ఉందని తెలిపారు. ఈ పరికరాన్ని మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మొదటి సంవత్సరం నుంచే ఐడియా ల్యాబ్ మరియు డిజైన్ థింకింగ్ లాంటి ప్రయోగశాలల్ని అందుబాటులోనికి తీసుకురావడం వలన విద్యార్థులకు పరిశీలన శక్తి పెంపొందుతుందని తెలిపారు. ఇంజనీర్లు మరియు డిజైనర్ల కోసం వేగవంతమైన ప్రోటో టైపింగ్, ఈ పరికరం ద్వారా సాధ్యమవుతుందని చెప్పారు. యంత్రాలు మరియు ఉపకరణాల కోసం కస్టమ్ భాగాలను డిజైన్ చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. వైద్య రంగంలో ఎన్నో రకాలైన ప్రయోజనాలు ఉన్నాయని, మానవ కణజాలాలు మరియు అవయవాలను ముద్రించడంలో ఈ పరికరం ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు. ఇంజనీరింగ్ , జీవశాస్త్రం మరియు డిజైన్ విద్యార్థులకు ప్రాక్టికల్ లర్నింగ్ కొరకు ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు. నిర్మాణ రంగంలో కాంక్రీట్ ను ఉపయోగించి పూర్తిగా 3డీ ప్రింటెడ్ ఇళ్లను నిర్మించడంలో ఈ పరికరం ఎంతో సహకరిస్తుందని చెప్పారు. తేలికపాటి మరియు మన్నికైన విమాన విభాగాలను డిజైన్ చేయడానికి ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు. త్రీడీ ప్రింటెడ్ దుస్తులు మరియు ఆభరణాలను డిజైన్ చేయడానికి సహకరిస్తుందన్నారు. సినిమాలు, కాస్ట్యూమ్స్, యానిమేషన్ మోడల్స్ మొదలగు వాటిని సమర్థవంతంగా వీటి ద్వారా ముద్రించవచ్చున్నారు. గృాఎహోపకరణాలు, బొమ్మలు, అలంకరణ వస్తువుల ముద్రణ ఈ యంత్రము ద్వారా సాధ్యమవుతుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో నేవిగేటర్ డ్రోన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కే. కృాఎష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి కళాశాల డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , అకాడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ ఏ. కనకదుర్గ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ పాల్గొన్నారు.

క్యూరీ ప్రాజెక్టు సహ పరిశోధకులు డా. కే .వైదేహి, డాక్టర్ జి కార్తీక్, డా. ఎం స్వప్న మరియు ఐడియా ల్యాబ్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ డి రాధిక, లావణ్య మారెళ్ళ తదితరులు పాల్గొన్నారు. 4 మాక్స్ 3డీ ప్రింటర్ కంపెనీ ఎండి పి శ్రీనివాస్ పరికరం యొక్క పని విధానం గురించి విద్యార్థులకు మరియు ఇతర ఫ్యాకల్టీకి వివరించారు.

## కూకట్ పల్లి సిఐ రాజేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కుకట్ పల్లి స్టేషన్ సిఐ గా రాజేష్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రేయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ మధుసూదనరెడ్డి, రామ్,పమ్రోద్ రెడ్డి లు శనివారం సిఐ రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.